


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 153 రోజుల్లో 2000 కి.మీ మైలురాయి పూర్తి చేసుకోవడం అభినందనీయం. యువగళాన్ని వినిపిస్తూ ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ సాగుతున్న పాదయాత్రను చూసి గర్వపడుతున్నాను.

\- టీడీపీ అధినేత చంద్రబాబు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

### దేశవ్యాప్తంగా టాప్ త్రీ ట్రెండింగ్‌లో
## యువగళం-2000 కిమీ

అమరావతి: యువనేత లోకేష్ పాదయాత్ర 2000 కిలోమీటర్ల చేరుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ట్విట్టర్‌లో మూడో స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ప్రజాగళంగా, ప్రజాబలంగా మొదలైన యువనేత నారా లోకేష్ పాదయాత్ర మంగళవారం 2000 కి.మీ మైలు రాయిని చేరుకున్న సందర్భంగా ట్విట్టర్ వేదికగా యువగళం - 2000 కి.మీ. యాష్ టాగ్‌తో వేల సంఖ్యలో ట్వీట్స్ వేస్తూ నెటిజన్లు సంఘీభావం తెలుపుతున్నారు. యువనేత లోకేష్ దృఢ సంకల్పానికి నెటిజన్లు జేజేలు పలుకుతున్నారు.

### నకిలీ ఓట్ల వ్యవహారంపై
# సీఈసీ ఆగ్రహం

**ఇంటింటికి వెళ్లి ఓటర్లను తనిఖీ చేయాలని ఆదేశం**




ఢిల్లీ: ఏపీలో భారీగా ఓట్ల గల్లంతు, నకిలీ ఓట్ల చేర్పులపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనాపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీలో భారీగా ఓట్ల గల్లంతు, నకిలీ ఓట్ల చేర్పులపై సీఈసీ ప్రశ్నించింది. రాష్ట్రంలో విశాఖ తూర్పు నియోజకవర్గం, విజయవాడ సెంట్రల్, మచిలీపట్నం, నర్సీపట్నం, తదితర నియోజకవర్గాల్లో అధికార పక్షానికి అనుకూలంగా దొంగ ఓట్లు చేర్పించడం, ప్రతిపక్ష సానుభూతి పరుల ఓట్లు భారీగా తొలగిస్తున్న విషయం బయటపడటంతో సీఈసీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. చాలా నియోజకవర్గాల్లో ఒక్క డోర్ నంబర్‌తోనే వందలాది ఓట్లు నమోదు చేసిన ఉదంతాలు కూడా వెలుగు చూశాయి. రాష్ట్రంలో ఓట్ల గల్లంతు, నకిలీ ఓట్ల చేర్పులపై భారీగా ఫిర్యాదులు నమోదవుతుండటంతో మీనాను సీఈసీ ఢిల్లీకి పిలిపించింది. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను తనిఖీ చేయాలని ప్రధాన ఎన్నికల ఆధికారి రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఇంటింటికి వెళ్లే ఈసీ బృందంలో అయా రాజకీయ పార్టీలు..

మిగతా 3లో..

### ప్రజల్లో భయాన్ని పోగొట్టడానికే
# పాదయాత్ర చేపట్టా!


5

- సక్సెస్‌కి షార్ట్ కట్ లేదు... కష్టపడితేనే జీవితంలో విజయం!
- రాష్ట్రం కోసమే నా పోరాటం... లక్ష్యాన్ని చేరుకునేదాకా విశ్రమించను
- చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుంది
- అధికారంలోకి వచ్చాక కెజి టు పిజి విద్యావ్యవస్థలో ప్రక్షాళన
- కొత్తపల్లి రచ్చబండలో యువగళం రథసారధి నారా లోకేష్



### ప్రకాశం జిల్లా బస్సు ప్రమాదంపై
## చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి: ప్రకాశం జిల్లా దర్శి వద్ద జరిగిన బస్సు ప్రమాదం లో ఏడుగురు మృతి చెందడంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొదిలికి చెందిన పెళ్లి బృందం బస్సు కాలువలోకి దూసుకు వెళ్లిన ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం తనను కలిచివేసిందని చంద్రబాబు నాయు డు అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18 మందికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వరుస ప్రమాదాలు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయన్న చంద్రబాబు.... బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### ఆర్ -5 జోన్ కేసులు
## త్రిసభ్య ధర్మాసనానికి

**రాజధాని కేసులతో కాకుండా ప్రత్యేకంగా ఈ నెల 17 విచారణ**


3

## అమరావతిపై అత్యవసర విచారణకు నో

**డిసెంబర్‌లోనే జరుపుతామన్న సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ: అమరావతి కేసులపై విచారణను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటీషన్లపై మంగళవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం.. తదుపరి విచారణ డిసెంబర్ నెలలో చేపడతామని, అప్పుడే తేదీని ఖరారు చేస్తామని తెలిపింది.


3

**యువగళం జైత్రయాత్ర**

| ఇప్పటి వరకు నడిచిన దూరం: 2019.9 కి.మీ. | 11-7-2023 నడిచిన దూరం: 20.4 కి.మీ. |
|---|---|

చైతన్యరథం

# ఆర్ -5 జోన్ కేసులు త్రిసభ్య ధర్మాసనానికి

అమరావతి: రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్ కేసుల విచారణను త్రిసభ్య ధర్మాసనానికి హైకోర్టు అప్పగించింది. అనంతరం విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. అమరావతిలో ఇతర ప్రాం తాల వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. రాజధాని ఏర్పాటుకు సంబంధిం చిన కేసులను విడదీసి ఆర్-5 జోన్ పిటిషన్లపైనే విచారించాలని ఉన్నత న్యాయస్థానం నిర్ణ యించింది. ఈ నెల ఐదో తేదీన ఆర్-5 జోన్ల పిటిషన్లపై జరిగిన విచారణ సమయంలో.. సుప్రీంకోర్టు పట్టాల పంపిణీకి మాత్రమే అనుమ తించిందా? లేదా ఇళ్ల నిర్మాణానికీ అనుమతి ఇచ్చిందా? స్పష్టత ఇస్తూ వివరాలను తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశిస్తూ.. వారం రోజుల గడువు ఇచ్చింది. ఈ వ్యాజ్యాల్లో వ్యక్తిగత



హోదాలో ప్రతివాదులుగా ఉన్న పురపాలకశాఖ ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మికి నోటీసు లు జారీ అయ్యాయి. ఆమెతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ డిప్యూటీ కార్యదర్శి, ఏపీ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, రెవెన్యూ, ఏపీ మెట్రో పాలిటన్ రీజియల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ కమిషనర్, ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్, ల్యాండ్ కేటాయింపు కమిటీ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత తహశీల్దార్లకు నోటీసులు ఇస్తూ- హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యూ.దుర్గాప్రసాదరావు, జస్టిస్ వి.జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు మంగళవారం విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.

అఫిడవిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న అంశాలపై రైతుల తరఫున ఈ కేసు వాదిస్తోన్న సీనియర్ న్యాయ వాది ఉన్నం మురళీధరరావు అభ్యంత రం తెలిపారు. రాజధాని కేసులతో ముడిపెట్టకుండా కేవలం ఆర్-5 జోన్ పిటిషన్లపై ప్రత్యేకంగా విచారణ చేయాలని కోరారు. అందుకు న్యాయమూర్తులు సమ్మతిస్తూ.. త్రిసభ్య ధర్మాసనం ముందు ఈ పిటిషన్లు ఉంచాలంటూ రిజిస్ట్రీని ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 17కి వాయిదా వేశారు.

# అమరావతిపై అత్యవసర విచారణకు నో

కేసు అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాది మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు. అత్యవస రంగా విచారణసాధ్యంకాదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం స్పష్టం చేసింది.

ఆగస్టు నుంచి నవంబర్ వరకు రాజ్యాంగ ధర్మా సనాలు ఉన్నందున అత్యవసర విచారణ సాధ్య పడదని స్పష్టం చేసింది. డిసెంబర్‌లోనే విచారణ తేదీలు ఖరారు చేస్తామని తెలిపింది. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ ధర్మాసనం ముందు వాదనలు వినిపించేందుకు 3 గంటల సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఈ సందర్భంలో ప్రతివాదులందరికీ నోటీసులు పంపే ప్రక్రియ పూర్తయిందా అని ధర్మాసనం ప్రశ్నిం చింది. ప్రతివాదుల్లో ఇద్దరు చనిపోయారని అమ రావతి రైతుల తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించాలని కోరిన ఏపీ ప్రభుత్వం కోరిం ది. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించి నట్టయితే మిగిలిన అందరికీ నోటీసులు అందినట్టే నని తెలిపింది. అయితే ఇంకా మరికొందరికి నోటీ సులు అందలేదని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నోటీ సులు అందని ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని ఆదేశించిన ధర్మాసనం.. తదుపరి విచా రణ వాయిదా వేసింది. రాజధాని అమరావతిని మార్చేలా చట్టాలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వా నికి లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చిన విష యం తెలిసిందే. చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రక టించడం.. తమ అధికారాల్లో జోక్యం చేసు కోవడ మేననిఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించ లేదు. ఆరునెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రీంకోర్టును కోరారు. అయితే విచారణ అంత కంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది. గతంలోనే జూలైకు వాయిదా పడటంతో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురయింది. తీర్పుపై స్టే వస్తే రాజధానిని విశాఖ మార్చాలని సీఎం జగన్ అనుకున్నారు. కానీ ఇప్పుడు విచారణ కూడా జరగకుండా డిసెంబర్‌కు వాయిదా పడింది. ఇంతకు ముందు కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్ లో రాష్ట్ర విభజన చట్టం ప్రకారమే అమరావతి రాజధానిగా ఏర్పడిందంటూ పేర్కొంది. మూడు రాజధానుల గురించి తమకు తెలియదని తెలిపింది.

## నకిలీ ఓట్ల వ్యవహారంపై సీఈసీ ఆగ్రహం

తమ ఏజెంటును నియమించుకునే అవకాశం ఇవ్వాలని చెప్పింది. ఏపీలో ఈఆర్వోల నియామకం, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పరిశీలించారు. ఇం టింటికి వెళ్లే ఈసీ బృందంలో ఆయా రాజకీయ పార్టీలు తమ ఏజెంటును నియమించుకునే అవకా శం ఇవ్వాలని ముకేష్‌కుమార్ మీనాకు స్పష్టం చేశారు. ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు, స్థానిక యం త్రాంగం ఇష్టారీతిని ఓట్ల చేర్పులు, తీసివేతలపై పలు పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థలు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్ని కల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు, పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీఈసీ ఇటీవల ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ముఖేష్ కుమార్ మీనాను సీఈసీ ఢిల్లీకి పిలిచి ప్రశ్నించింది. ఓటర్ల జాబితా స్పెషల్‌సమ్మరీ రివిజన్‌పై చర్చించారు. 20న రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటుచేయాలని మీనాను సీఈసీ ఆదేశించినట్లు సమాచారం. ఆగస్టు 2,3 తేదీల్లో విశాఖలో జిల్లా కలెక్టర్లతో మీనా ఎన్ని కల సంఘం సమావేశం కూడా ఏర్పాటు చేశారు. కొత్తఓటర్లను చేర్చుకోవడం,చనిపోయిన వారిని తొల గించడం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో ఈసీ, బిఎల్‌ఓలు పరిశీలించాలని మీనాకు సీఈసీ ఆదేశిం చింది. కొత్త ఓటర్లకు సాధ్యమైనంత త్వరగా ఓటర్ కార్డులను ఇవ్వాలని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు సీఈసీ ఆదేశాలు ఇచ్చింది.



చైతన్యరథం

# చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న లోకేష్ పాదయాత్ర!





- 2000 కి.మీ.లకు చేరుకున్న సందర్భంగా పైలాన్ ఆవిష్కరణ
- యువగళం పాదయాత్రలో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు
- కావలిలో విజయవంతంగా పూర్తయి, ఉదయగిరిలోకి ప్రవేశం

కావలి: రాష్ట్రంలో అరాచక పాలనను అంత మొందించడమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గం కొత్తపల్లిలో 2వేల కి.మీ. మైలురాయికి చేరుకుంది. కొత్తపల్లిలో అభిమానులు ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన పైలాన్ ను యువగళం రథసారధి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు యువనేత లోకేష్ వీల్ చైర్లను అందజేశారు. చారిత్రాత్మక 2వేల కి.మీ.ల మజిలీకి చేరుకున్న సందర్భంగా మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు, యువనేత లోకేష్‌ను అభినందనలతో ముంచెత్తారు. యువగళం పాదయాత్ర 2వేల కి.మీ.ల మజిలీని చేరకోవడంతో యువగళంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. రెట్టించిన ఉత్సాహంతో యాత్ర పూర్తయ్యేవరకు మీ వెంట నిలుస్తామని యువగళం బృందాలు ప్రతినబూనాయి. యువగళం 2వేల కి.మీ. చేరుకున్న సందర్భంగా పెద్దఎత్తున కొత్తపల్లికి చేరుకున్న కార్యకర్తలు బెల్లూన్లను ఎగురవేసి, భారీగా బాణసంచా కాల్చుతూ కేరింతలు కొట్టారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తన వెంట నడుస్తున్న యువగళం బృందాలకు యువనేత లోకేష్ అభినందనలు చెబుతూ... లక్ష్యాన్ని చేరుకునే వరకు ఇదే దూకుడు కొనసాగించాలని కోరారు. మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పీతల సుజాత, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, భూమిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఇన్‌ఛార్జి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బీసి జనార్ధన్‌రెడ్డి, మీనాక్షి నాయుడు తదితరులు యువనేతను కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం సాయంత్రం యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గంలో పూర్తయి ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి, టిడిపి ఇంఛార్జి బొల్లినేని రామారావు, టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. 153వరోజు యువనేత లోకేష్ 20.4 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2019.9 కి.మీ. మేర పూర్తయింది. బుధవారం సాయంత్రం కొండాపురంలో జరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు.

## కొత్తపల్లిలో ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డుకు శిలాఫలకం

కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత తొలి అడుగుతో ప్రారంభమైన యువగళం జనగళమై, మహా ప్రభంజనమై, అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నమై ప్రజలను చైతన్యపరుస్తూ లక్ష్యం దిశగా దూసుకుపోతోంది. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూసాగుతున్న నాపాదయాత్ర ఈరోజు కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2వేల కి.మీ. మజిలీకి చేరుకోవడం జీవితంలో మరపురాని ఘట్టం. ఇందుకు గుర్తుగా కొత్తపల్లిలో ఆక్వారైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని అవిష్కరిస్తునట్లు యువనేత లోకేష్ పేర్కొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేసిన యువనేత లోకేష్

యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 2వేల కి.మీ. మైలురాయి చేరుకున్న సందర్భంగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం నాయకుడు గోను గోంట్ల కోటేశ్వరరావు అధ్వర్యాన యువనేత లోకేష్ దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. దివ్యాంగులకు ఉపయోగపడే ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, హియరింగ్ మిషన్లు అందజేశారు. పులివెందులకు చెందిన వీరారెడ్డికి ఈ సందర్భంగా లక్షరూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఇన్ ఛార్జి సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5వేల విరాళమిచ్చిన దివ్యాంగుడు

చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పెరుమాళ్లపల్లికి చెందిన దివ్యాంగుడు జీవన్ కుమార్ రెడ్డి తమకు వచ్చే పెన్షన్ తోపాటు కొంత సొంత డబ్బు కలిపి రూ.5వేల విరాళాన్ని యువనేతకు లోకేష్ అందజేశారు. గతంలో కూడా జీవన్ పార్టీకి విరాళమిచ్చారు. 1998లో తనకు చంద్రబాబునాయుడు కాలిశస్త్రచికిత్స చేయించారని, బాబును సిఎంగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపాడు. ఈ సందర్భంగా జీవన్ ను లోకేష్ అభినందించారు.





చైతన్యరథం

# ప్రజల్లో భయాన్ని పోగొట్టడానికే పాదయాత్ర చేపట్టా!

- సక్సెస్‌కి షార్ట్ కట్ లేదు... కష్టపడితేనే జీవితంలో విజయం!
- రాష్ట్రం కోసమే నా పోరాటం... లక్ష్యాన్ని చేరుకునేదాకా విశ్రమించను
- చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుంది
- అధికారంలోకి వచ్చాక కెజి టు పిజి విద్యావ్యవస్థలో ప్రక్షాళన
- కొత్తపల్లి రచ్చబండలో యువగళం రథసారధి నారా లోకేష్



కావలి: నేను అంబేద్కర్ గారి రాజ్యాంగం నమ్ముకున్నా, అదే ధైర్యంతో పాదయాత్ర చేస్తున్నాను, జగన్ పాలనలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. భయం పోవాలనే ఉద్దేశంతోనే యువగళం పాదయాత్ర మొదలు పెట్టాను. మీ గళాన్ని వినిపించడానికి యువగళం ఒక వేదిక అని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్ మాట్లాడారు. తొలుత కొత్తపల్లి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... సక్సెస్ కి షార్ట్ కట్ లేదు యువత కష్టపడితేనే జీవితంలో విజయం సాధిస్తారు. కావలి ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పటికీ మరవలేను. 153వ రోజు, 2 వేల కిలోమీటర్ల మైలురాయిని కూడా కావలి లోనే పూర్తి చేసుకున్నాను. నేను రాష్ట్రం కోసం పోరాడుతున్నాను. లక్ష్యాన్ని చేరుకునేవరకు విశ్రమించను. చంద్రబాబు గారు సిఎం అయితేనే రాష్ట్రాన్ని గాడిలో పెడతారు.

## జగనోరా వైరస్‌కి వ్యాక్సిన్ చంద్రబాబే!

రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న జగనోరా వైరస్‌కి చంద్రబాబు గారే వ్యాక్సిన్. బాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు. లోటు బడ్జెట్ తో రాష్ట్రం విడిపోయినా ఎవరికి లోటు లేకుండా పరిపాలించింది చంద్రబాబు నాయుడు. అన్న క్యాంటీన్, చంద్రన్న భీమా, విదేశీ విద్య లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి. అనేక పరిశ్రమలు తీసుకొచ్చి 6 లక్షల మంది యువతకు టిడిపి హయాంలో ఉద్యోగాలు కల్పించాం. ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టగానే ప్రజలు పడిపోయారు. పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతు తెచ్చుకున్నారు. జగన్ పాలనలోడ కరెంట్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసి ఛార్జీలు 3సార్లు, చెత్త పన్ను, ఇంటి పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

## సంక్షేమపథకాలు రద్దుచేసిన దళితద్రోహి!

పండుగ కానుకలు, విదేశీ విద్య, 27 ఎస్సీ సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన దళితద్రోహి జగన్. బీసిలకు కుర్చీ టేబుల్ లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన పన్నులు అన్ని తగ్గిస్తాం. పెట్రోల్, డీజిల్‌పై పన్ను తగ్గిస్తాం. టిడిపి హయాంలో వరి రైతులకు పెట్టుబడి రూ.20 వేలు ఉంటే జగన్ పాలనలో రూ.40 అయ్యింది. నెల్లూరు జిల్లాకు చెందిన కోర్టు దొంగ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయనకి రైతు సమస్యల పై అవగాహన తక్కువ. కల్తీ లిక్కర్ పై అవగాహన ఎక్కువ.

## కల్తీవిత్తనాలతో నష్టపోతున్న రైతులు

జగన్ పాలనలో కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వరి రైతులకు పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. టిడిపి హయాంలో రైతులకు రైతు రథాలు, డ్రిప్ ఇరిగేషన్, సూక్ష్మ పోషకాలు, ఇన్పుట్ సబ్సిడీఅందించాం. జగన్‌పాలనలో రైతులు అప్పుల పాలై అత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది.

## యువతకు 20 లక్షల ఉద్యోగాలిస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు లేని యువత కు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. జగన్ 6 లక్షల పెన్షన్లు రద్దు చేసాడు. గెలిచిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ఇస్తానని మోసం చేసాడు. ఇప్పుడు కరెంట్ బిల్లుకి లింక్ పెట్టి పెన్షన్ కట్ చేస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రద్దు చేసిన 6 లక్షల పెన్షన్లు పునరుద్దరిస్తాం.



## మహిళల కోసమే మహాశక్తి!

మహిళల సమస్యలు తెలుసుకున్న తర్వాత మహా శక్తి కార్యక్రమం ప్రకటించాం. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లల కోసం ఏడాదికి రూ.15 వేలు అందిస్తాం. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. దీపం పథకం ద్వారా ప్రతి ఏడాది 3 సిలిండర్లు ఉచితం. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. జగన్ పాలనలో కరెంట్ బిల్లు పట్టుకుంటేనే షాక్ కొడుతుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం.

## చిరుద్యోగులకు గౌరవవేతనం పెంచుతాం

మీ సేవ, అంగన్వాడీ, డ్వాక్రా యనిమేటర్లు, గోపాల మిత్రులు ఇలా అందరినీ జగన్ వేధిస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ వేతనం పెంచుతాం. జగన్ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాడు. స్కూల్స్ మూసేస్తున్నాడు. టీచర్ల పోస్టులు భర్తీ చెయ్యడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన కేజీ నుండి పీజీ విద్యను ప్రక్షాళన చేస్తాం. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులను సిద్ధం చేస్తాం. అవసరమైన స్కూల్స్, పెండింగ్ టీచర్ పోస్టులను భర్తీ చేస్తాం.

## రచ్చబండలో కొత్తపల్లి ప్రజల అభిప్రాయాలు:

పాదయాత్ర మొదలు పెట్టిన రోజు మీ మనస్సులో ఉన్న ఆలోచన ఎంటి? యువతకు మీరు ఇచ్చే మెసేజ్ ఎంటి అని ప్రశ్నించిన ఒక యువతి. వరి రైతులు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనరు. కొంటే డబ్బులు ఇవ్వడం లేదు. 15 ఏళ్లుగా వచ్చే పెన్షన్ జగన్ కట్ చేసాడని ఆవేదన వ్యక్తం చేసిన ఒక వృద్ధురాలు. కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారు. కరెంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. జగన్ పాలనలో డ్వాక్రా యానిమేటర్లు అనేక ఇబ్బందులు పడుతున్నాం. యువగళం ఏ లక్ష్యంతో చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మీరు సిఎం అవుతారా అని లోకేష్ ని ప్రశ్నించిన ఒక యువకుడు. టిడిపి హయాంలో చదువుకునే బాలికలకు సైకిల్స్ అందించారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఆ పథకం ఆపేసింది.

# అధికారంలోకి వచ్చాక అన్నింటినీ పరిష్కరిస్తాం





పాదయాత్రలో వివిధ గ్రామాల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. అధికారంలోకి వచ్చాక అన్నింటినీ పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ధాన్యం ఆరబెట్టుకునే కళ్లాలు ఏర్పాటు చేయాలి

### కొత్తపల్లి గ్రామస్తులు

కావలి నియోజకవర్గం కొత్తపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలను ఏర్పాటు చేయాలి. ఎస్సీ కాలనీలో మురుగునీరు వెళ్లేవిధంగా డ్రైనేజీలను నిర్మించాలి. గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలను నివారించాలి. మా గ్రామంలో పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టి కాలనీలు ఏర్పాటుచేయాలి. కొత్తపల్లిలో శ్మశాన వాటిక ఏర్పాటుచేయాలి.

**అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తాం**

జగన్మోహన్‌రెడ్డి దొంగలముఠాకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంపై లేదు. అరాచకపాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలు ఏర్పాటుచేస్తాం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజి, శ్మశానం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఇళ్లులేని పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.







## సబ్‌స్టేషన్ నిర్మించాలి: రాజువారిచింతలపాలెం ప్రజలు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం రాజువారి చింతలపాలెం ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి గతంలో మద్దూరుపాడు సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యేది. విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో బోర్ల ద్వారా పంటలు పండించలేని పరిస్థితి నెల కొంది.

ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా చోడవరం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ ఇస్తున్నారు. అయినప్పటికీ పంటలు పండించడానికి సరి పడా విద్యుత్ అందడంలేదు. మిర్చి,అరటి, మునగ, వేరుశెనగ, పంటలకు సకాలంలో నీరు అందక నష్టపోతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మాగ్రామానికి అందుబాటులో సబ్‌స్టేషన్ నిర్మించి మమ్మల్ని ఆదుకోవాలి.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేస్తాం**

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన రైతుల పాలిట శాపంగా మారింది. గత నాలుగేళ్లుగా రైతులు నష్టాలపాలై అప్పుల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపాడు.

రైతు ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2 స్థానంలో నిలిచింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌విఎస్ పొలంలో సబ్‌స్టేషన్ నిర్మించి, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేస్తాం. సాగునీరు అందేలా చేసి పంటలను కాపాడతాం.





## చెరువులకు నీరు అందించాలి

### చోడవరం గ్రామ రైతులు

ఉదయగిరి నియోజకవర్గం చోడవరం రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సోమశిల ఉత్తర కాలువ కలిగిరి నుండి క్రాకుటూరు మీదుగా తిమ్మ సముద్రం వద్ద ఆగిపోయింది. ఈ ప్రాంతంలో గిరిజనుల పొలాలు అధికంగా ఉన్నాయి. గిరిజనుల సమస్యను 2018-19లో అప్పటి ఎమ్మెల్యే పరిష్కరించారు. కానీ, అక్కడ కాలువ పనులు ఆగిపోయాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ పనులను పట్టించుకోలేదు. మీరు అధికారంలోకి వచ్చాక తిమ్మ సముద్రం, కేశవరం, చోడవరం (ఎర్రచెరువు) చోడవరం(ఊర చెరువు) రామవరప్పాడులలోని చెరువులకు నీరు అందించాలి.

**గొలుసుకట్టు చెరువులకు నీరందిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారు. టీడీపీ హయాంలో సాగు నీటి ప్రాజెక్టులపై చంద్రబాబు 68,294 కోట్లు ఖర్చు చేశాం. టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చాక సోమశిల ఉత్తర కాల్వ పనులు పూర్తిచేస్తాం. ఉదయగిరి నియోజకవర్గంలో గొలుసుకట్టు చెరువులకు నీరందించి సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి: రామవరప్పాడు గ్రామస్తులు

ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం రామవరప్పాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సచివాలయం నిర్మించాలి. ఆసుపత్రి లేక వైద్యం కోసం కావలి వరకు వెళ్లాల్సి వస్తుంది. మా గ్రామంలో వైద్యశాల, సి.సి రోడ్లు, నిర్మించాలి. విద్యుత్ స్తంభాలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయి వాటిని పునరుద్ధరించాలి.

గ్రామంలో తాగు, సాగు నీటి సమస్యలు అధికంగా ఉన్నాయి. పొలాలకు వెళ్లే దారి, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలన్నిటినీ పరిష్కరించాలి.

**అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో గ్రామీణాభివృద్ధి పూర్తిగా పడకేసింది. పంచాయితీలకు చెందిన 9వేల కోట్ల నిధులను వైసిపి ప్రభుత్వం దారిమళ్లించింది. పంచాయితీల్లో కనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా లేకుండా పంచాయితీలను నిర్వీర్యం చేశాడు. పంచాయితీలకు సొంత డబ్బులు ఖర్చు పెట్టిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది. టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామంలో తాగు,సాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా ఇళ్లు నిర్మిస్తాం. గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

# యువగళం హామీలకు నేనే గ్యారెంటీ : లోకేష్




వినూత్నంగా,పకడ్బందీగా, సార్థకతతో నిన్నటికి 2,000 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న 'యువగళం' యాత్రలో ప్రాంతాన్ని బట్టి, ఆయా వర్గాల ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యల తీవ్రత ఆధారంగా యువనేత నారా లోకేష్ పలు హామీలిచ్చారు. ప్రజల, రాష్ట్ర భవిత పునర్నిర్మాణాన్ని దృష్టిలో పెట్టు కొని ఇచ్చిన హామీలను నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికల అనంతరం అధికారంలోకి రానున్న తెలుగుదేశం ప్రభుత్వం నెరవేరుస్తుందని, వాటి అమలు బాధ్యత తానే తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. ఆయన ఇచ్చిన హామీలు, వాటి అమలు భరోసాపై ఆయా వర్గాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

తెలుగుదేశంపార్టీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల పున రుద్ఘాటనతోపాటు ఇప్పటివరకు లోకేష్ 22 ప్రజా సముదాయాలతో ముఖాముఖి చర్చించి ఇచ్చిన అదనపు ప్రధాన హామీలు:

### 1. యువత కోసం

యువత సమగ్రాభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో, జీవో నెంబర్ 77ను రద్దు చేసి పాత ఫీజురీయింబర్స్ మెంట్ విధానం చంద్రన్న బీమా రూ.10 లక్షలకు పెంపు, స్వయం ఉపాధి కోసం నియోజకవర్గ స్థాయిలో ట్రైనింగ్ సెంటర్లు, సబ్సిడీ రుణాలు

### 2. మహిళలు

అభయ హస్తం పునరుద్ధరణ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు ప్రోత్సాహకాలు, మహిళల రక్షణకు ఈశాన్య రాష్ట్రాల తరహాలో ప్రత్యేక విధానాలు, మహిళలను గౌరవించేలా ప్రత్యేక పాఠ్యాంశాలు

### 3. రైతులు

గత తెలుగుదేశం ప్రభుత్వం రైతుల కోసం అమలుచేసిన పథకాల పునరుద్ధరణ, డీకేటీ పట్టాల విషయంలో కర్ణాటక విధానం అమలు, సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్.

### 4. కార్మికులు

చంద్రన్న బీమా పునరుద్ధరణ, బీమా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించి, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, అవసరాల మేరకు షెడ్ల నిర్మాణం.

### 5. దళితులు

జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాల పునరుద్ధరణ, ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం, వర్గీకరణ విషయంలో మాదిగలకు సామాజిక న్యాయం

### 6.ఎస్టీ/లంబాడీలు

తాండాలకు సురక్షిత నీరు, రోడ్ల నిర్మాణం, ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్ నెట్ సదుపాయం, కదిరి నియోజకవర్గంలో ఎస్టీ భవన నిర్మాణం

### 7. ముస్లింలు

ప్రత్యేక మేనిఫెస్టో, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డుకు జ్యుడిషియల్ అధికారాలు, విజయవాడ, కడపల్లో హజ్ హౌస్ నిర్మాణాల పూర్తి, రంజాన్ తోఫా, దుల్హన్, దుకాన్-మకాన్ పథకాల పునరుద్ధరణ.

### 8. వెనుకబడిన తరగతులు

శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు, బీసీ కార్పొరేషన్లకు దామాషా ప్రకారం నిధులు

### 9. చేనేతలు

చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు, కామన్ వర్కింగ్ షెడ్ల నిర్మాణం, 200 నుండి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.

### 10. మత్స్యకారులు

జగన్ ప్రభుత్వం తెచ్చిన జీవో 217 రద్దు, ఆదరణ పథకం ద్వారా వలల పంపిణీ, బోట్లకు మళ్లీ డీజిల్ రాయితి.

### 11. రజకులు

దోభీ ఘాట్లకు ఉచిత విద్యుత్, ఆదరణ కింద వాషింగ్ మిషన్లు, తిరుపతిలో రజక భవన్ ఏర్పాటుకు కృషి.

### 12. యాదవులు

గోపాలమిత్ర పునరుద్ధరణ, గోకులాల పునఃప్రారంభం, సబ్సిడీపై గొర్రెలు, ఆవులు అందజేసి బీమా సౌకర్యం. సబ్సిడీపై షెడ్ల నిర్మాణం, ఖాళీగా వున్న బంజరు భూములలో గొర్రెలను మేపుకునే సౌలభ్యం.

### 13. గౌడ

మద్యం షాపుల్లో 20 శాతం రిజర్వేషన్, నీరా కేఫ్‌ల ఏర్పాటు, ఉపాధిహామీ అనుసంధానంతో కల్లు చెట్ల పెంపకానికి ప్రోత్సాహం, ఆదరణ పనిముట్లు.

### 14. కురుబ/మాదాసి కురుబ

రాష్ట్ర పండుగల కనకదాసు జయంతి, మాదాసి కురుబలకు ఎస్సీ సర్టిఫికెట్ వచ్చేలా చర్యలు, సబ్సిడీపై గొర్రెలు, ఆవులు అందజేసి బీమా సౌకర్యం, బీరప్ప దేవాలయ నిర్మాణం.

### 15. బుడగ/బేడ జంగాలు

అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ సర్టిఫికెట్లు, దామాషా ప్రకారం నిధుల కేటాయింపు.

### 16. పత్ర కులస్థులు

కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దామాషా ప్రకారం నిధులు, కదిరిలో భవన నిర్మాణం.

### 17. ఉప్పర/సగర

దామాషా ప్రకారం నిధుల కేటాయింపు, అభ్యంతరకర మాటల వాడకంపై నిషేధం.

### 18. వక్కలిగ

ఓబీసీ కేటగిరిలో చేర్చే అంశం పరిశీలన, దామాషా ప్రకారం నిధుల కేటాయింపు.

### 19. వాల్మీకి/బోయ

సత్యపాల్ కమిటినివేదిక ఆధారంగాఎస్టీల్లో చేర్చే అంశం పరిశీలన, పెండింగ్ లో ఉన్న కమిటీ భవనాల నిర్మాణం, దామాషా ప్రకారం నిధులు.

### 20. వడ్డెరలు

వైసీపీ నేతలు ఆక్రమించిన క్వారీలను తిరిగి వడ్డెర్లకు అప్పగింత, చంద్రన్న బీమా అమలు.

### 21. ఆర్యవైశ్యులు

కొణిజేటి రోశయ్య మ్యూజియం ఏర్పాటు, స్వేచ్ఛా వాతావరణంలో వ్యాపారం చేసుకునేలా చర్యలు, జీఎస్టీ పోర్టల్ సమస్య పరిష్కారం. ఆర్యవైశ్య మహాసభ ప్రక్షాళన.

### 22. బ్రాహ్మణులు

దామాషా ప్రకారం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు, కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలల్లో చదివిన వారికి నిరుద్యోగ భృతి, దూప దీప నైవేద్యాలకు బడ్జెట్ కేటాయింపులు.

## ప్రతి వంద కిలోమీటర్లకు ఒక పథకం

యువగళం యాత్రలో ఆయా ప్రాంత అవసరాల మేరకు ప్రతి వంద కిలోమీటర్లకు ఒక పథకాన్ని ప్రకటించి లోకేష్ శిలాఫలకాలను ఆవిష్కరించారు. అలా ప్రకటించిన పథకాల వివరాలు:

పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారు పాళెంలో మొదటి వంద కిలోమీటర్ల యాత్ర పూర్తి అయిన సందర్భంగా కిడ్నీ వ్యాధిగ్రస్థుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటు. అనంతరం.. జీడీ నెల్లూరు నియోజకవర్గం కత్తెరపల్లిలో మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమానుపురం వద్ద 13 గ్రామాలకు రక్షిత మంచినీటి పథకం, చంద్రగిరి నియోజకవర్గం నరేంద్రకుంట మజలీలో 10 పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మదనపల్లిలో టమోటా ప్రోసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, కదిరి నియోజకవర్గంలో టెంపుల్ టూరిజం సర్క్యూట్, పెనుగొండ నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీ-నీవా కాలువ నుంచి ఎత్తిపోతల పథకం, సింగనమల నియోజకవర్గంలో మార్తాడు వద్ద చీనీ ప్రోసెసింగ్ యూనిట్, డోన్ నియోజకవర్గంలో గుండాల ప్రాజెక్టు నిర్మాణం, ఆదోని టౌన్ లోని 21వ వార్డును దత్తతకు తీసుకోవటం, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 10 వేల మందికి ఉపాధి కల్పించే టెక్స్ టైల్ పార్క్, నందికొట్కూరు నియోజకవర్గంలో హంద్రీ-నీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకం, జమ్మలమడుగు నియోజకవర్గంలో గండికోట నిర్వాసితుల కోసం చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు, కడప నగరానికి మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, ఆత్మకూరు నియోజకవర్గం చంచలూరులో హార్టికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీ, వెంకటగిరి నియోజకవర్గం టెక్కలిలో ఆప్కో హ్యాండ్ లూమ్ ఫ్యాక్టరి, గూడూరు నియోజకవర్గ ఆక్వా రైతులకు సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు, కోవూరు నియోజకవర్గంలో ధాన్యాన్ని ఆరబెట్టుకునే ప్లాట్ ఫారాల నిర్మాణం.

ఆయా ప్రాంతాల, ప్రజా సముదాయాల సమస్యలను అవగాహన చేసుకునేందుకు నారా లోకేష్ చూపిన శ్రద్ధ, అనుసరించిన వైనం, వాటి అమలుకు ఇచ్చినభరోసా తమకుఎంతో విశ్వాసాన్ని కల్పించిందని.. లోకేష్ భరోసా రాష్ట్ర భవితకే భరోసా అని వారు వ్యాఖ్యానించటం విశేషం.

చైతన్యరథం



యువగళం పాదయాత్ర 2వేల కి.మీ.ల మజిలీని చేరకోవడంతో యువగళంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. యువగళం బృందాలకు యువనేత లోకేష్ అభినందనలు చెబుతూ... లక్ష్యాన్ని చేరుకునే వరకు ఇదే దూకుడు కొనసాగించాలని కోరారు.మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎన్.అమర్ నాథ్ రెడ్డి, ఆనం రాంనారాయణ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పీతల సుజాత, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, భూమిరడ్డి, రాంభూపాల్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఇన్ ఛార్జి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్దన్ రెడ్డి, మీనాక్షినాయుడు తదితరులు యువనేతను కలిసి అభినందనలు తెలిపారు.






















# యువగళం పాదయాత్ర నభూతో నభవిష్యతి

## విమర్శలకు భయపడకు, ఎదురుగాలిలోనే గాలి పటంపైకి లేస్తుంది: అలెగ్జాండర్ ఫ్లెమింగ్

ఒక వీధి నుండి, మరొక వీధికి నడిచి వెళ్లడమే కష్టమను కొనే ఈ రోజుల్లో ఒక ఊరి నుండి మరో ఊరికి, ఒక మండలం నుంచి మరో మండలానికి, ఒక జిల్లా నుండి మరో జిల్లాకు నడుస్తున్న ఒక మాజీ ముఖ్యమంత్రి మనమడు, మరో మాజీ ముఖ్యమంత్రి తనయుడు అమెరికాలో ప్రఖ్యాతి గాంచిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదివి, అపురూపంగా పెరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 400 రోజులు 4000 కిలోమీటర్లు యువగళం పాద యాత్ర చెయ్యాలని నిర్ణయించడం ఒక విధంగా ఒక తెగింపే అని చెప్పాలి. 27-1-2023న విధ్వంసక పాలనలో అధోగతి పాలు అయిన ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అగ్రగామిగా నిలిపేందుకు నడుం బిగించిన నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర కుప్పంలో మొదటి అడుగు వేశారు. పాదయాత్ర ప్రారంభించిన దగ్గర నుండి తారకరత్న చనిపోయిన సమయంలో, మహానాడు సందర్భంగా రెండు సార్లు విరామం ఇచ్చారు తప్ప, మండుటెండలోనూ విరామం లేకుండా కాళ్ళు బొబ్బలెక్కినా లెక్క చెయ్యకుండా పాదయాత్ర కొనసాగి స్తాగిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. పాలకులు రాజ్యాంగాన్ని ,దానిపై చేసిన ప్రమాణాన్ని కాలరాసి, ప్రజాస్వామ్యాన్ని, పౌర హక్కులను నుగ్గు, నుగ్గు చేస్తూ, తాత, తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలను, దౌర్జన్యాలను, దోపిడీ విధానాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని నేరగాళ్లకు అడ్డాగామార్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన పరిస్థితుల్లో ఉన్మాది పాలనపై ఉక్కు పిడికిలి బిగించి అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చెయ్యడమే లక్ష్యంగా యువగళం పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్నారు నారా లోకేష్. రాష్ట్రంలో 100 నియోజ కవర్గాల గుండా దాదాపు 400 రోజులు పాటు 4వేల కిలోమీటర్ల మేర కొనసాగే ఈ పాదయా త్రలో జగన్ రెడ్డి పాలనలో పీడనకు గురి అయిన అన్నీ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొంటూ, సమస్యలపై గళమెత్తుతూ ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర జనగళమైంది. యువత తమ భవిత కోసం సైన్యమై నారా లోకేశ్ వెంట పరుగులు తీస్తున్నారు.పాదయాత్రలో అన్నివర్గాల భాధలు వింటూ కష్టాలు,కన్నీళ్లు చూసి చలించి పొయ్యారు. అన్నీ వర్గాలు రాక్షస పాలనలో బాధితులయ్యారని, అందరికీ అండగా నిలుస్తానని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం లోకేష్ పాదయాత్ర మొదలు పెట్టిన దగ్గరనుండి అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా అధిగమించి యువగళం పాదయాత్రని జనం చైతన్యయాత్ర చేశారు లోకేశ్. యువగళం పాద యాత్రకు జనమే బలమై, బలగమై ఇప్పటి వరకు 153 రోజులలో మొత్తం 2000 కిలోమీటర్లు పూర్తి చేశారు. 53 అసెంబ్లీ నియోజక వర్గాలు, 135 మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాలు 1297, పెద్ద బహిరంగ సభలు6, ప్రజలతో సమావేశాలు 49, అదనపు మీటింగ్స్ 118 ,వివిధ వర్గాల ప్రజల నుంచి 2,895 దరకాస్తులు స్వీకరణ, 30 లక్షల మంది ప్రజలను లోకేష్ నేరుగా కలుసుకొన్నారు. స్వాగతం పాయింట్లు 303, రచ్చబండ, 5,ప్రతి వంద కిలోమీటర్లకు ఒక శిలాఫలకం వేస్తూ ఇప్పటి వరకు 21 శిలాఫలకాలు ఆవిష్కరించారు. లోకేష్ పాదయాత్రకు మహాత్మా గాంధీ దండి యాత్ర స్ఫూర్తి. మార్టిన్ లూథర్ కింగ్ శాంతి యాత్రా, ఆచార్య వినోభాభావే సాగించిన భూ దానోద్యమ యాత్ర కూడా స్ఫూర్తులే. లోకేష్‌ని సామాన్యుల్లో ఒకడిగా చేసి ప్రజలకు మరింత చేసిన మహత్తర సాధనం,చారిత్రాత్మక సందర్భం యువగళం పాదయాత్ర. రైతులనుంచి చేనేత కార్మికుల వరకు, దళితుల నుండి దగా పడ్డ సామాన్య, మధ్య తరగతి అట్టడుగు వర్గాల కష్టాలను, కన్నీళ్లను దగ్గరగా చూసారు. రాయలసీమ నాలుగు జిల్లాల్లో 125 రోజులపాటు సుదీర్ఘ పాదయాత్ర చేసి నెల్లూరు జిల్లాలో యువళం పాదయాత్ర కొనసాగుతుంది. నాలుగేళ్ల అరాచక పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన పాదయాత్ర నభూతో నభవిష్యతి అన్న రీతిలో సాగుతున్నది. మొదట లోకేష్ పాదయాత్రని తేలిగ్గా తీసుకున్నది జగన్ ప్రభుత్వం. అది పాదయాత్రే కాదని, తాము చేసిందే పాదయాత్ర అని గొప్పలు, బడాయిలు చెప్పుకొన్నారు. అంతే కాదు సీఎం జగన్ రెడ్డి కడప జిల్లా వైసీపీకి కంచుకోటని, లోకేశ్‌ను పట్టించుకునేవారే ఉండరని ఎగతాళి చేశారు. కానీ కడప జిల్లాలో లోకేష్‌కి వచ్చిన అపూర్వ ప్రజాదరణ చూసి పాలకపక్షానికి కళ్ళు బైర్లు కమ్మాయి. లోకేష్ పాదయాత్రలో కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా లేకపోయినా ప్రజలు బ్రమ్మరథం పట్టారు. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో జరిగిన యాత్ర ఒక ఎత్తుకాగా, కడప, నెల్లూరు జిల్లాలలో లభించిన జనాదరణ ఎవరూ వూహించి వుండరు. నెల్లూరులో మహిళలు పెద్దఎత్తున హారతులు ఇస్తున్నారు. కడప, నెల్లూరు జిల్లాలలో లోకేష్‌కి లభించిన ప్రజాధరణ అసాధారణ మైనది అపూర్వమైనది. లోకేశ్ పాదయాత్రకు పోలీసులు సృష్టించిన అడ్డంకులు అన్నీ ఇన్నీ కావు. చిత్తూరు జిల్లాలో పదే పదే లోకేష్ ను అడ్డుకున్నారు. ప్రచార వాహనం, మైకులు ఎత్తుకుపోయారు. జీవో నంబర్ వన్ సాకుతో కనీసం స్టూలెక్కి మాట్లాడే అవకాశం లేకుండా చేశారు. కానీ చిత్తూరు జిల్లా దాటి అనంతపురంలో పాదయాత్ర ప్రవేశించినప్పటి నుండి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో జనం పోటెత్తారు. తర్వాత కడప జిల్లాలో వచ్చిన జన ప్రభంజనం చూసి ఆ రోజు ఎన్టీఆర్ నాటి జన ప్రవాహం గుర్తుకు వస్తుందని రాజకీయ విశ్లేషలు అభిప్రాయ పడ్డారు. వైసీపీకి బలమైన నియోజక వర్గాల్లో నిర్వహించిన బహిరంగ సభలు జనంతో కిక్కిరిసి పొయ్యాయి. ఒక దానిని మించి మరొకటి విజయవంతమ య్యాయి. వైసీపీకి కంచుకోట. కడప, నెల్లూరు జిల్లాలో లోకేష్ యాత్రకు స్వచ్ఛందంగా జనం అపూర్వ స్వాగతం పలికిన తీరు అందరిని ఆచ్చర్య పరిచింది. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు బ్రమ్మరథం పడుతున్నారు. తనను కలిసేందుకు వస్తున్నఅన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారిని అక్కున చేర్చుకుంటూ అత్మీయత పంచుతూ, ఆత్మస్థైర్యం నింపుతూ ముందుకు సాగుతున్న అలు పెరుగని బాటసారికి అపూర్వ ఆదరణతో పల్లె, పల్లెలో జనం నీరాజనాలు పడుతున్నారు. ఏగ్రామం వెళ్లినా తమ కోసం వచ్చిన నేతను చూసేందుకు, తమగోడు వినిపించేందుకు జనసందోహం కిక్కిరిసి పోతున్నారు. సమస్యలు వింటూ అధికారంలోకి వస్తే పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. జగన్ రెడ్డి దుష్పరిపాలనను కళ్ళకు కట్టినట్లు వివరిస్తున్నారు. నాలుగేళ్లుగా ఉన్మాది పాలనలో ఉక్కిరి,బిక్కిరి అవుతున్న ప్రజలు తమగోడు వినిపించే అవకాశం లోకేష్ యువగళం పాదయాత్రలో దక్కింది.అనేక విషయాలపై సమగ్రమైన అవగాహనతో సమర్ధవం తంగా మాట్లాడుతున్నారు లోకేష్. పల్లే, పల్లేలో గుండె చెదిరిన రైతుల వెన్ను తడుతూ, బడుగుల బాగుకు, యువత భవితకు భరోసా ఇస్తూ, ఆడపడుచుల భద్రతకు అభయం ఇస్తూ బతుకు భారమైన సామాన్యుడి కడగండ్ల కళ్లారా చూస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు.పాదయాతలో ప్రజల భాధలు స్వయంగా చూసే చలించిపోయిన లోకేష్ మహానాడు సందర్భంగా కొన్ని అద్భుతమైన సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారు. రాయలసీమ ఆర్ధిక,సామాజిక పురోగతికి, సర్వతో ముఖాభివృద్ధికి మిషన్ ఏర్పాటు ద్వారా వ్యవసా యాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళిక ప్రకటించారు నారా లోకేష్. ఇది రేపటి వెలుగులకీ ప్రస్తానం. ప్రజల కష్టాలను, కడగండ్లను, కన్నీళ్లను స్వయంగా చూశాను. రాయలసీమ ప్రజల కష్టాలు తీర్చి, కన్నీరు తుడిచేందుకు నేను "రాయలసీమ మిషన్" ప్రకటిస్తున్నానని, అధికారంలోకి వచ్చాక మిషన్ ద్వారా రాయలసీమ రూపురేఖలే మార్చేస్తాము అన్నారు లోకేష్. సీమలో అపారమైన వనరులు ఉన్నాయని, పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చిస్థానికంగా వున్న యువతకే ఉపాధి కల్పిస్తా మని, రాయలసీమ అభివృద్ధికి దివంగత ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు కృషి చేశారు.మళ్లీ అధికారంలోకి వచ్చాక పోరాటం చేసైనా సరే మిషన్ రాయలసీమ అమలు చేసే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు లోకేష్. టీడీపీ అధికారంలోకి వస్తే రాయలసీమ అభివృద్ధికి ఏం చేస్తామన్నది లోకేష్ కడప కేంద్రంగానే మిషన్ రాయలసీమ ను ప్రకటిస్తున్నాను రాయలసీమలో 49 ఎమ్మెల్యేలను గెలిపించండి అభివృద్ధి చేయకపోతే కాలరు పట్టుకుని నిలదీయండని, సీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర యువతరానికి వెలుగు కిరణం. కాలంలోనూ, దూరంలోనూ అపూర్వ రీతిలో సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్న చరిత్ర లోకేష్ ది.పాదయాత్రకు జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని విమర్శలు చేసినా లోకేష్ అదరలేదు,బెదరలేదు. లోకేష్ పాదయాత్ర చెయ్యలేరని, ఆ పాదయాత్రలో జనం ఉండరని విమర్శలు చేసిన వారికి దీటుగా అలుపెరుగకుండా పాదయాత్ర చేస్తున్నారు లోకేష్. అందుకే అన్నారు. విమర్శలకు భయపడకు, ఎదురుగాలిలోనే గాలి పటం పైకి లేస్తుందని- అలెగ్జాండర్ ఫ్లెమింగ్.



నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# అడ్డగోలు అప్పుల్ని దాచిపెట్టి మోసం చేస్తున్నారు

- ఎఫ్.ఆర్.బీ.ఎం పరిమితికి మించి అప్పులు తెస్తున్న జగన్‌రెడ్డి
- ఆ వివరాల్ని తొక్కిపెట్టి, ప్రజల్ని, కాగ్‌ను మోసగిస్తున్నారు
- అప్పుల సొమ్ముని తనవారికి దోచిపెడుతూ, ప్రజలపై భారం వేస్తున్నారు
- ఏపీ ప్రభుత్వ అప్పుల వివరాలపై కాగ్ లెక్కలకు, ఆర్బీఐ నివేదికకు పొంతన కుదరడంలేదు
- కేంద్రప్రభుత్వం అనుమతించిన దాని కంటే మూడునెలల్లోనే ఏపీ ప్రభుత్వం ఎక్కువ అప్పులు ఎలా తెచ్చింది?
- ఇప్పటివరకు ఏపీ ప్రభుత్వం రూ.45,048 కోట్ల అప్పులు చేసింది
- అప్పుల లెక్కలు, రాష్ట్ర ఆర్థికస్థితిపై వాస్తవాలతో తక్షణమే ఏపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి
- పరిమితికి మించి అప్పులుతెస్తూ, తప్పుడు లెక్కలు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు
- కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ ప్రభుత్వ అప్పుల లెక్కల్ని తక్షణమే పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలి
- టీడీపీ అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



అమరావతి:రాష్ట్రప్రభుత్వం చేసే అప్పుల వివరాలు ఎప్పటికీ ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఏప్రిల్ నెలలో 23,549 కోట్లరూపాయల అప్పు చేస్తే, మే నెలలో రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం రూ.9వేల కోట్ల అప్పులు చేసిందని,ఈ లెక్కల తాలూకా అప్పుల చిట్టాను ఏపీ ప్రభుత్వం బయటకు పొక్కకుండా కప్పిపెడుతోందని టీడీపీ అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ అరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం మే నెలలో రూ.9,500కోట్ల అప్పు తీసుకున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెబుతోంది. అదేనెలలో 16వ తేదీన, 23వ తేదీన,30వ తేదీన మొత్తంగా రూ.9,500 కోట్ల అప్పులు తీసుకుంది. కాగ్ మాత్రం ఏపీ ప్రభుత్వం మే నెలలో కేవలం రూ.1748 కోట్ల అప్పు మాత్రమే తీసుకున్నట్టు చెబుతోంది. రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా చెప్పినదానికి కాగ్ లెక్కలకు ఎందుకు తేడా వచ్చింది? కాగ్ లెక్కల్లో ఎందుకు తప్పులున్నాయో ఆర్థికమంత్రి బుగ్గన, ఆర్థికశాఖ కార్యదర్శి రావత్ సమాధానం చెప్పాలన్నారు. వారికి తెలియకుండా కాగ్‌కు ఇతరులు ఎవరూ సమాచారం ఇవ్వరు. మేము ఇప్పుడు చెప్పిన లెక్కలన్నీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుంచి సేకరించిన సమాచారమే.2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ఏపీప్రభుత్వం చేసిన అప్పుల వివరాల్ని కూడా కాగ్ సరిగా చెప్పలదని విజయ్‌కుమార్ అన్నారు.

**జగన్ సర్కార్ కాగ్‌కు తప్పుడు సమాచారమిచ్చి మరిన్ని అప్పులు తెస్తోంది**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న అప్పులవివరాల్ని ఎవరు ఎందుకు తొక్కి పెడుతున్నారని విజయ్‌ుమార్ ప్రశ్నించారు. కాగ్ ఎందుకు ఆ పని చేస్తోంది? రాష్ట్రాలు ఎఫ్.ఆర్.బీ.ఎమ్ నిబంధనల ప్రకారమే అప్పులు తీసుకోవాలని కేంద్రం పార్లమెంట్‌లో 2002లో చట్టం చేసింది. దాని ప్రకారంగా అప్పులు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం ఎప్పుడో విస్మరించింది.కేంద్రం అండదండలతోనే ఏపీ ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులుచేస్తోందనే వాదనకూడా లేకపోలేదు.2023-24ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రానికి రూ.30,275కోట్ల అప్పులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. కానీ జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక సంవత్సరం మొదలైన మొదటి నెలలోనే (ఏప్రిల్) 23,548కోట్ల అప్పులు తీసుకొచ్చారు. ఇంకమిగిలిన వెసులుబాటు రూ.6వేల కోట్లు మాత్రమే. మే నెలలో రూ.9,500 కోట్లు అప్పుచేశారు. రూ.23,548 కి రూ.9,500 కోట్లు కలిపితే, మొత్తంగా రూ.34వేల కోట్లు అవుతోంది. ఎఫ్.ఆర్.బీ.ఎం పరిమితి దాటి అప్పులు చేసిన జగన్ సర్కార్, కావాలనే అ విషయాన్ని నొక్కి పెట్టి కాగ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం తప్పుడు సమాచారమిచ్చినా కాగ్ ఎందుకు వాస్తవాలు తెలుసుకోలేదు? జగన్మోహన్‌రెడ్డి, ఆర్థికమంత్రి బుగ్గన తప్పుడు లెక్కలు ఇవ్వరని రాష్ట్ర ప్రజల ప్రగాఢ నమ్మకం, మరి లెక్కల్లో తేడా ఎక్కడొచ్చిందో కాగ్‌చెప్పాలి.కాగ్ నిజంగా తప్పుచేసి ఉంటే, ఆ విభాగంపై వెంటనే కఠినచర్యలు తీసుకోవాలి. ఏప్రిల్, మే నెలలో ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు జూన్ నెలాఖరువరకు బయటకు రాకుండా జగన్ బృందం జాగ్రత్తపడింది. ఆ వివరాలు అలస్యంగా బయట పడినందునే మేము ఈ వివరాల్ని ఇప్పుడు ప్రజలముందు ఉంచుతున్నాం. ఏప్రిల్ , మే నెలలతో పాటు, జూన్, జూలైలో ఇప్పటివరకు ఏపీ ప్రభుత్వం రూ.45,048 కోట్ల అప్పులు చేసింది. ఎఫ్.ఆర్.బీ.ఎం పరిమితి రూ.30వేలకోట్లు అయితే, ఇప్పటివరకు ఏపీ ప్రభుత్వం రూ.45,048 కోట్ల అప్పులు చేసింది. అనుమతికి మించి 50శాతం అదనంగా అప్పులు తీసుకునేందుకు జగన్మోహన్ రెడ్డిసర్కారుకి ఎవరు అనుమతిచ్చారు? ఈ విధంగా ఇష్టానుసారం అప్పులు చేస్తుంటే, కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించదు?

**అప్పు తెచ్చిన సొమ్మంతా ఏం చేస్తున్నారు: శ్వేత పత్రం విడుదల చేయాలి**

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏపీ మాత్రమే ఇష్ట మొచ్చినట్టు అప్పులు చేస్తున్నా కేంద్రం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని విజయ్‌కుమార్ అన్నారు. అప్పుల సొమ్ముని తనవారికి దోచిపెడుతూ, ప్రజలపై భారం వేస్తున్నారన్నారు. కాగ్ నివేదిక ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్, మే నెలలో రూ.9,266 కోట్ల అప్పు మాత్రమే చేసింది. తమిళనాడు ప్రభుత్వం రూ.12,584కోట్లు,మధ్యప్రదేశ్ రూ.7,977 కోట్లు, అప్పులు మాత్రమే చేశాయి. ఏ రాష్ట్రం చేయని విధంగా ఏపీకి మాత్రమే అప్పులు తీసుకునే వెసులుబాటు ఎందుకు కల్పిస్తున్నారు? ఎఫ్.అర్.బీ.ఎం నిబంధనలు, ఆర్బీఐ ఆదేశాలు ఏపీ రాష్ట్రప్రభుత్వానికి ఎందుకు పట్టడంలేదు? ఆర్థికశాఖ కార్యదర్శి రావత్ అప్పులపై తప్పుడు నివేదికలు ఇచ్చేస్థాయికి ఎందుకు దిగజారారు? సమాచారాన్నికూడా దాచిపెట్టే దుస్థితికి రాష్ట్రఆర్థికశాఖ ఎందుకొచ్చిందో రావత్ సమాధానంచెప్పాలి.

జగన్‌రెడ్డి అప్పుల్ని కప్పి పుచ్చేందుకు మంత్రి బుగ్గన, ముఖ్యమంత్రి కార్యాలయం, ఆర్థికశాఖ సలహాదారు దువ్వూరి కృష్ణ ప్రజలకు కట్టుకథలు చెబుతున్నారు. ఏప్రిల్ నెలలో తొలి సారి రూ.17 వేలకోట్ల అప్పుతెచ్చినప్పుడే మేం ప్రజల తరుపున ప్రభుత్వాన్ని, ఆర్థికశాఖ కార్యదర్శి రావత్‌ను ప్రశ్నించాము. అప్పుడుకూడా ఆయన స్పందించలేదు. త్వరలోనే ఏపీ ప్రభుత్వ అప్పుల బాగోతాల్ని మరిన్ని ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతాం. పరిమితికి మించి అప్పులు తేవడం లేదు.. అంతా సక్రమంగానే చేస్తున్నామని చెబుతున్న జగన్ సర్కార్, అప్పుల వివరాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వ అప్పుల లెక్కలు, కాగ్ నివేదికపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తక్షణమే దృష్టిపెట్టాలన్నారు.

# ఉద్రిక్తంగా మారిన అంగన్వాడీ కార్యకర్తల మహా ధర్నా

**ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వ్యానుల్లో విసిరేసిన పోలీసులు**

**విజయవాడ(చైతన్యరథం):** తమ డిమాండ్ల సాధన కోసం 36 గంటలపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన మహా ధర్నా రెండోరోజూ ఉద్రిక్తంగా కొనసాగింది. ఐసీడీఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం, పింఛను, గ్రాట్యూటీ అమలు చెయ్యాలని, ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కారం చెయ్యాలని జులై 10న కోర్కెల దినం సందర్భంగా దేశవ్యాప్త పోరాటానికి అఖిల భారత కమిటీ పిలుపునిచ్చింది. ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానని, మేనిఫెస్టోలో మహిళకు ప్రాధాన్యతనిస్తామని చెప్పిన సీఎం జగన్.. అంగన్వాడీలకు మాత్రం తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. తాము మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేయలేదా అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు రూ.13,500 వేతనం పెంచి రెండేళ్లవుతున్నా.. ఇక్కడ మాత్రం ఆ ఊసే లేదని మండిపడ్డారు. పైగా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో రూ.1,000 పెంచి సంక్షేమ పథకాలన్నీ తీసేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు రూ.200 యూనిట్ల విద్యుత్తు రాయితీని ఎత్తేసి ఎస్సీ, ఎస్టీ అంగన్వాడి మహిళల నుంచి బిల్లులు కట్టించుకుంటున్నారని మండిపడ్డారు. సోమవారం ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ ఎదురుగా పెద్ద ఎత్తున ధర్నాను ప్రారంభించిన అంగన్వాడీ కార్యకర్తలు రాత్రంతా టెంట్లు, నిరసన దీక్షా వేదిక వద్దే జాగారం చేశారు. ధర్నా చేస్తున్న నాయకులను పోలీసు అధికారులు ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వ్యానుల్లో విసిరేశారు. నాయకుల అరెస్టు అనంతరం స్వచ్ఛందంగా మిగతా వర్కర్లంతా వ్యాసులు, ఆటోలలో పోలీస్ స్టేషన్లకు తరలివెళ్లారు.

చైతన్యరథం

# ఇక డీజీపీ కార్యాలయానికి వెళ్లేదిలేదు

- అపాయింట్ మెంట్ ఇవ్వకుండా అవమానించారు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య




అమరావతి: ఇకమీదట డీజీపీ కార్యాలయానికి వెళ్లేది లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టం చేశారు. టీడీపీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని, చర్యలు తీసుకోవాల్సిందిగా డీజీపీకి ఫిర్యాదు చేయబోతే.. వర్లకు డీజీపీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... అనేకసార్లు టీడీపీ నాయకులు డీజీపీ అపాయింట్ మెంట్ అడిగినా ఇవ్వలేదు. ముఖ్యంగా నాకు మరీ ఇవ్వటం లేదు. వైసీపీ ఎన్నిసార్లు అడిగినా నిరభ్యంతరంగా అపాయింట్‌మెంట్‌లు ఇస్తున్నారు. అపాయింట్‌మెంట్ కావాలని డీజీపీకి ముందుగానే మెయిల్ పంపినా ఫలితం లేకుండా పోయింది. అయినా సరే ఫోన్ ట్యాపింగ్‌లపై ఫిర్యాదు చేయడానికి డీజీపీ కార్యాలయానికి వెళితే.. అపాయింట్ మెంట్ ఇవ్వకుండా తిరిగి పంపేశారు. కాబట్టి టీడీపీ నాయకులు ఇకపై డీజీపీకి ఫిర్యాదు చేయడానికి వెళ్లరు. ముఖ్యంగా నేను వెళ్లను. ఫిర్యాదు చేయడానికే వెళ్తున్నాం గానీ ఇతరవాటికి వెళ్లడంలేదు కదా? అటువంటప్పుడు అపాయింట్ మెంట్ ఇవ్వడానికి ఏమైంది? మంత్రి పెద్దిరెడ్డి తానే ఫోన్ ట్యాప్ చేసి నిందితులను పట్టుకున్నామని స్వయంగా చెప్పడం ఫోన్లు ట్యాప్ జరుగుతున్నాయనే దానికి బలం చేకూరుతోంది. ఫోన్ ట్యాప్ లపై ఫిర్యాదు చేయడానికి వస్తే.. డీజీపీ కెవి రాజేంద్రనాథరెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడానికి కారణం తెలుపగలరా? నేషనల్ మీడియా దృష్టికి తీసుకెళితే డీజీపీకి అవమానంపాలు కాక తప్పదన్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీకి మరోన్యాయమా?డీజీపీగా కెవి రాజేంద్రనాథ్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఆయన దర్శనభాగ్యం టీడీపీ నాయకులకు కలగటంలేదు. డీజీపీ.. ఎందుకో టీడీపీ నాయకులను చూడటానికి ఇష్టపడటంలేదు. వైసీపీ నాయకులకేమో నిరభ్యంతరంగా అపాయింట్ మెంట్లు ఇస్తున్నారు. టీడీపీ నాయకులు చేసుకున్న పాపమేమిటి? వైసీపీ వారు చేసుకున్న పుణ్యమేమిటో అర్థం కావడంలేదు. డీజీపీ తన విద్యుక్త ధర్మాన్ని పాటించడం లేదనిపిస్తోంది. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ అయినప్పటినుంచి సామాన్యులు మాట్లాడుకునే స్వేచ్ఛ లేకుండా పోయింది. వారి ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి. భార్యా, భర్తల ఫోన్లనే ట్యాపింగ్ చేస్తున్నారు.మరీ ముఖ్యంగా టీడీపీ నాయకుల మాట్లాడుకోవడాన్ని ట్యాపింగ్ చేస్తున్నారు. డేటా చోరీ యథేచ్ఛగా జరుగుతోంది. కుటుంబ సభ్యులతో స్వేచ్ఛగా మాట్లాడుకునే సౌలభ్యం కూడా లేకుండా పోయింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మేమే ఫోన్ ట్యాప్ చేసి నిందితుడిని పట్టుకున్నామని పత్రికా ముఖంగా తెలపడం ఫోన్లు ట్యాప్ అవుతున్నాయనడానికి బలం చేకూరుతోంది.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. అప్రజాస్వామ్యంలో ఉన్నామనిపిస్తోంది. రాష్ట్ర మొదటి పౌరడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కావాలని కోరితే ఇస్తారు. మరి డీజీపీ ఎందుకివ్వరు? డీజీపీ గవర్నర్ కంటే గొప్పవారా? డీజీపీ వ్యవహార శైలి గురించి సీఎం పట్టించుకోవాలి.లేకుంటే టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నాయకులకు కూడా డీజీపీ అపాయింట్ మెంట్ ఇవ్వరు. ఇకమీదట టీడీపీ తరపున డీజీపీతో జరపాల్సిన లావాదేవీలు, వ్యవహారాలన్నీ మెయిల్ ద్వారానే చేస్తామని, డీజీపీ కార్యాలయానికి వెళ్లేది లేదన్నారు.ఇప్పటికైనా డీజీపీ పక్షపాత వైఖరి మానాలని వర్ల రామయ్య హితవు పలికారు.

# తానా వేదికగా గుంటూరు జిల్లా ప్రవాసాంధ్రుల ఆత్మీయ సమావేశం



## పాల్గొన్న పలువురు ఎన్ ఆర్ ఐలు

వాషింగ్టన్ డీసీ(అమెరికా): 23వ తానా మహాసభల వేదికగా గుంటూరు జిల్లా ప్రవాసాంధ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీరామ్ ఆలోకం, రామకృష్ణ వాసిరెడ్డి, సుధీర్ ఉమ్మినేని సమన్వయపరిచారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, డాక్టర్ రవి వేమూరి, గోరంట్ల పున్నయ్య చౌదరి, ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ, పాతూరి నాగభూషణం, మన్నవ మోహన కృష్ణ,అన్నాబత్తిన జయలక్ష్మి, డాక్టర్ నిమ్మల శేషయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ.. రాజధాని అమరావతి గుంటూరు జిల్లాలో ఉండటం అందరికీ గర్వకారణం. జిల్లా అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలన్నారు. విద్యావంతులు, గొప్పగొప్ప కళాకారులకు పుట్టినిల్లు గుంటూరు జిల్లా. ఇక్కడ పుట్టడం మనందరికీ గర్వకారణం. కొండవీడు, ఉండవల్లి గుహలు చారిత్రక ప్రాంతాలుగా ప్రసిద్ధికెక్కాయన్నారు.

డాక్టర్ రవి వేమూరి మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐ టీడీపీకి చెందిన ఎంపవర్ మెంట్ సెల్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

గోరంట్ల పున్నయ్యచౌదరి మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా గుంటూరులో పేద, ప్రతిభ, గ్రామీణ నేపథ్యం కలిగిన బాలికల వసతిగృహం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతపరచడానికి నూతనభవన నిర్మాణాలకు ప్రవాసంధ్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పాతూరి నాగభూషణం మాట్లాడుతూ., అమరావతి రాజధానిని మార్చడం ఎవరివల్ల సాధ్యం కాదని తెలిపారు. రాజధాని నిర్మాణంలో ప్రవాసాంధ్రులు కీలకపాత్ర పోషించాలన్నారు.

మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా నుంచి పెద్దఎత్తున యువత విదేశాలకు తరలి వస్తున్నారు. ముఖ్యంగా అమెరికాలో మంచి అవకాశాలను పొందుతూ జీవితంలో రాణిస్తున్నారన్నారు.

అన్నాబత్తిన జయలక్ష్మి మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా ప్రవాసాంధ్రులు ఒకరికొకరు పరస్పరం సహకరించుకుంటూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ పాలకపక్ష అరాచకాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ, మురళీ వెన్నం, భాను మాగులూరి, సామినేని కోటేశ్వరరావు, ఘంటా పున్నారావు, రామ్ చౌదరి ఉప్పుటూరి, ఎంవీ రావు, రాజశేఖర్ చెరుకూరి, బుల్లయ్య చౌదరి ఉన్నవ, వెంకట సుబ్బారావు ఆళ్ళ తదితరులు ప్రసంగించారు.



చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం దివాళా

◆ సొంత సంపద పెంచుకుంటున్న సీఎం ◆ భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో టీడీపీ నేతల ధ్వజం

**అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపు మేరకు జరుగుతున్న భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రలు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నేతలు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం దివాళా తీస్తోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేసి తన సొంత సంపద పెంచుకుంటున్నారని ఆరోపించారు.**

**జోన్-లో..**

భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రను రాజంపేట పార్లమెంట్‌లోని రాయచోటి నియోజకవర్గం సంబెపల్లి మండలం గుట్టపల్లి శ్రీఅంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. గుడి దగ్గర ఘనంగా బాణాసంచా, కేరళ డ్రమ్స్, డీజే, బైక్ ర్యాలీ, లంబాడి మహిళల నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. గుట్టపల్లి నుండి దేవపట్ల వరకు 2కిలోమీటర్లు మేర పాదయాత్ర చేశారు. దేవపట్లలో మండల నాయకులు ఏర్పాటు చేసిన రచ్చబండ సభలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు, ఆక్రమణలపై ప్రజలకు తెలియజెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలను కోరారు. అక్కడే మధ్యాహ్నం భోజనం తర్వాత బయలుదేరి శ్రీదేవరాయ నల్ల గంగమ్మ తల్లి గుడి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం రాయచోటి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ దగ్గర సెల్ఫీ చాలెంజ్ చేశారు. అటునుంచి శిబ్యాల రోడ్డులో టిడ్కో గృహ సముదాయాల వద్ద సెల్ఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుంచి బయలుదేరి రాయచోటి పట్టణంలోకి ప్రవేశించి కిలోమీటర్ మేర పాదయాత్ర, బైక్ ర్యాలీ చేసుకుంటూ చలంపల్లి దగ్గర ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి చేరుకున్న రాష్ట్ర, నియోజకవర్గం ముఖ్య నాయకులకు, తెలుగుదేశం కుటుంబ సభ్యులకు కార్యాకర్తలు బాణాసంచాతో ఘన స్వాగతం పలికి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించినారు. రచ్చబండ కార్యక్రమంలో భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. అక్కడే పల్లె నిద్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి , రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ, మాజీ ఎమ్మెల్సీ, రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి పర్వీన్ తాజ్, రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా, తెలుగు రైతు కార్యదర్శి చింతం శివారెడ్డి , రాజంపేట పార్లమెంట్ బీ సీ సంఘం అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, పీలేరు యువత అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గం ముఖ్య నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సారెడ్డి, రాష్ట్ర / నియోజకవర్గ / మండల / గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.













**జోన్-2 లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-2 టీడీపీ చైతన్య రథయాత్ర మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలో నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో భట్నవిల్లిలో శ్రీ విజయదుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం బస్సుయాత్ర ప్రారంభించారు. అక్కడ నుండి కామనగరువు, నల్లవంతెన, ఎర్రవంతెనకు చేరుకున్నారు. ఎర్రవంతెన వద్ద దివంగత ఎన్టీఆర్, మెట్ల సత్యనారాయణరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి తిరిగి నల్లవంతెన, కామనగరువు, పేరూరు వై. జంక్షన్, కాలేజి రోడ్, హైస్కూల్ సెంటర్, గడియారస్థంభం సెంటర్, ముమ్మిడివరం గేటు మీదుగా డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు కాపు కళ్యాణ మండపం వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. జగన్ ఒక రాజ్యాంగ వ్యతిరేక శక్తి అని మండిపడ్డారు. అమరావతి రాజధాని విచ్ఛిన్నానికి జగన్ తీసుకున్న చర్యలను తప్పుబట్టారు. మూడు రాజధానుల అధికారం జగన్ రెడ్డికి లేకున్నా అమరావతి రాజధాని విధ్వంసానికి జగన్ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సంపదను జగన్ సొంత సంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డికి కూడా ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. జగన్ రెడ్డి, ఆయన అనుచరగణం దోచుకున్న లక్షల కోట్ల రూపాయలను వెనక్కు తెచ్చి రైతులు, మహిళలు, యువత, పేదలు అందరికీ సంక్షేమ పథకాలు పంచిపెడతామని ఆయన తెలిపారు. ప్రజలలో పొదుపు అలవాటును ప్రోత్సహించి ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ పాలనా వైఫల్యం కారణంగా ప్రజలపై 13 లక్షల కోట్ల భారం పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నారని ఆరోపించారు. అమలాపురంలో దివంగత లోకసభ స్పీకర్ జీఎంసి బాలయోగి, మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావులతో కలిసి కోనసీమ ప్రాంత అభివృద్ధిలో పాలుపంచుకున్న రోజులను యనమల గుర్తు చేసుకున్నారు. మెట్ల సత్యనారాయణ రావు కుమారుడు మెట్ల రమణబాబు, బాలయోగి వారసుడు హరీష్ బాలయోగిలు వారసత్వంగా తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. అమలాపురం ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు కూడా కష్టపడి పని చేసే నాయకుడని, పార్టీ విధానాలను బలంగా ప్రజలలోకి తీసుకు వెళుతున్నారని అభినందించారు. అందరినీ కలుపుకుని వెళుతూ రాజకీయంగా మరింత పట్టు సాధించాలని ఆయన సూచించారు.

13లో..

చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం దివాళా





12వ పేజి తరువాయి..

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ టీడీపీకి కంచుకోట వంటి అమలాపురంలో తిరిగి పసుపు జెండా ఎగురవేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. టీడీపీ ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు అందరినీ కలుపుకుని వెళుతూ పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల్ని రక్షించాల్సిన నాయకుడు ప్రజా భక్షకుడిగా మారాడని జగన్ రెడ్డిపై మండిపడ్డారు. మద్యాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల రక్తం తాగుతున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇసుక మాఫియా, మట్టి తవ్వకాలతో అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన నాయకుల పైనే కాదు.. మీడియా పైనా అక్రమ కేసులు, వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలలోకి వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు. అది తప్పు..ఇదిగో మన మినీ మేనిఫెస్టో.. ఈ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళండి.. వైసీపీ పథకాలను తలదన్నే పథకాలు మనం అమలు చేస్తామని ప్రజలకు వివరించమని ఆయన పిలుపునిచ్చారు.

శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు



ప్రారంభమైందే తెలుగుదేశంతో అని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇచ్చింది తెలుగుదేశం, పేద వారికి పక్కా ఇళ్ళు ఇచ్చింది తెలుగుదేశం.. పేదలకు సగం ధరకే జనతా వస్త్రాలు ఇచ్చింది తెలుగుదేశం... చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ, బీసీలకు, కాపులకు చంద్రబాబు అమలు చేసిన పథకాలను ఆయన గుర్తు చేశారు.



సభకు అధ్యక్షత వహించిన అమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే అమలాపురం ప్రాంతాన్ని కులాల చిచ్చు రగిలించిన వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. అమలాపురం అభివృద్ధి జరిగిందంటే టిడిపి హయాంలోనే అని చెప్పారు.

అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును కనీసం సస్పెండ్ చేయలేదని విమర్శించారు. పోలీసు రక్షణ కల్పించి మరీ సన్మాన సభలు జరుపుకోవడానికి అవకాశం కల్పించడం సిగ్గుచేటన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ మినీ మేనీఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఆమె చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ నాలుగేళ్ల జగన్ పాలనలో దళితులపై వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో దళితులకు అమలు చేసిన 27 పథకాలను జగన్ రద్దు చేశారని ఆయన ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ విద్యాదీవెన పథకం పేరు మార్చి జగన్ విద్యాదీవెన అని పేరు మార్చడాన్ని తప్పుబట్టారు.

ఈ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు పెచ్చెట్టి చంద్రమౌళి, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి శ్రీనివాసరాజు, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా



తెలుగుయువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అధికారి జయవెంకట లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పశ్చిమ గోదావరి టీడీపీ అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, దెందుకూరి సత్తిబాబురాజు, మల్లుల పోలయ్య, అరిగెల నానాజీ, దేశంసెట్టి లక్ష్మీనారాయణ, ఆకుల రామకృష్ణ, చిక్కాల గణేష్, బోళ్ళ ప్రసాద్, బొర్రా ఈశ్వరరావు, బోళ్ళ వెంకటరమణ, పొలమూరి ధర్మపాల్, అవుపాటి వేణుగోపాల్, తెలుగుమహిళ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దుల రాజేశ్వరి, మాకిరెడ్డి పూర్ణిమ, మోకా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జనగళమై సాగిన 'యువగళం'

★ 153రోజుల్లో 2000 కిలోమీటర్ల మేర సాగిన యాత్ర ★ నూతన చరిత్ర సృష్టించిన నారా లోకేశ్

★ 162 నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తల సంఘీభావ పాదయాత్రలు







జంగారెడ్డిగూడెంలో..



శ్రీకాకుళంలో..



గుంటూరులో..



తిరుపతిలో..



కర్నూల్‌లో..



నందికొట్కూరులో..

**అమరావతి (చైతన్యరథం):** ప్రజల మనస్సులు గెలుచుకుని విశేష ప్రజాదరణతో, ప్రజాకోటి దీవెనలు అందుకుంటూ కొనసాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పాదయాత్రకు సంఘీభా వంగా మేము సైతం అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు 162 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టారు. ప్రతి నియోజకవర్గంలో 2 వేల మంది పార్టీ శ్రేణులతో 3 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. దిగ్విజయంగా పూర్తైన 2000 కిలోమీటర్ల మాదిరిగానే మిగిలిన 2000 కిలోమీటర్ల పాదయాత్ర కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తవ్వాలని కోరుతూ దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల కేక్స్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు సంఘీభావ యాత్రలను ప్రారంభించారు. పాదయాత్రకు ముందు నియోజకవర్గ ప్రజలు, నాయకులతో సమావేశం నిర్వహించి టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ మేనిఫేస్టో గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫేస్టో కరపత్రాలను పంపిణీ చేసి, చేస్తూ హామీలను ప్రజలకు వివరించారు. మేనిఫేస్టోలో పథకాలకు సంబంధించిన ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ పాదయాత్రలు నిర్వహించారు. రాయలసీమ ప్రాంతంలో భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫేస్టోతో పాటు మిషన్ రాయలసీమపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు జగన్ రెడ్డి అరాచక పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలపై మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని, జగన్ రెడ్డిని గద్దె దించి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జనగళమే యువగళమై సాగుతున్న పాదయాత్రకు పోటెత్తున్న జన బాహుళ్యమే అందుకు నిదర్శనం అన్నారు. పలు చోట్ల ఎన్టీఆర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కృతనిశ్చయంతో పేదల కష్టాలు కన్నీళ్ళు తీర్చడం కోసం నారాలోకేష్ చేస్తున్న పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

యువగళానికి ప్రజలనుంచి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోందన్నారు. లక్షలాది ప్రజలను నేరుగా కలుస్తూ, అనుక్షణం ప్రజల్లో మమేకమవుతూ, కన్నీళ్లు తుడుస్తూ లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. బహిరంగసభల్లో మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బహిరంగ సభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని, ప్రజలు పడుతున్న అవస్థల్ని ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి లేకుండా యువతను నాశనం చేస్తున్నారు. పరిశ్రమలు తీసుకురాకపోగా, ఉన్నవాటిని తరిమేసి పారిశ్రామిక ప్రగతిని అడ్డుకోవడంతో రాష్ట్రం అభివృద్ధి అడుగంటింది. గంజాయి, డ్రగ్స్‌తో ఏపీ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని నేతలు మండిపడ్డారు. ఈ కార్యక్రమాల్లో జాతీయ కార్యవర్గ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, పార్లమెంటు ఇంఛార్జిలు, అసెంబ్లీ ఇంఛార్జిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంటు, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



బొబ్బిలిలో..



నుజివీడులో..



వెంకటగిరిలో..

# జనగళమై సాగిన 'యువగళం'


రాజాంలో


నెల్లూరులో


భీమవరంలో


చేపురుపల్లిలో


ఎచ్చెర్లలో


గజపతి నగరంలో


కమాలపురంలో


మచిలిపట్నంలో


మండపేటలో



నంధ్యాలలో


నరసన్నపేటలో


ఒంగోలులో


పోలవరంలో


వైజాగ్‌లో


విజయనగరంలో

# అంగన్‌వాడీలు ఆగ్రహిస్తే ముఖ్యమంత్రిని ఎవరూ కాపాడలేరు



**అంగన్‌వాడీలు ఆగ్రహిస్తే ముఖ్యమంత్రిని ఎవరూ కాపాడలేరు**

**న్యాయబద్ధమైన డిమాండ్లు కోసం రోడ్డెక్కితే జగన్మోహన్ రెడ్డి మొద్దునిద్ర పోతున్నారు**

**సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం రావాల్సిన గ్రాట్యుటీ అడగడం నేరమా?**

**తెలంగాణ, మహారాష్ట్రలో పెంచినట్టే జీతాలు పెంచమని కోరడం తప్పా?**

**పనిభారం పెంచి, చాలీచాలని జీతంతో ఎన్నాళ్లు వేధిస్తారు?**

**టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రా సాధికారసమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత**

అమరావతి (చైతన్యరథం): వ్యవస్థల్ని నిర్వీర్యంచేసిన జగన్మోహన్ రెడ్డి, అన్నివర్గాల ప్రజల్ని మాయమాటలతో మోసగించారని, ముఖ్యమంత్రి అయిన వెంటనే అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు తెలంగాణలో ఇచ్చేదానికంటే ఎక్కువగా ఇస్తానన్న జగన్ రెడ్డి, నాలుగేళ్లు గడిచినా వారిగురించి పట్టించుకోకపోవడం బాధాకరమని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... అంగన్ వాడీ సిబ్బందికి టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పెంచిన జీతాలు తప్ప, జగన్ ఒక్కరూపాయి పెంచింది లేదు. తెలంగాణ ప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బంది జీతాల్ని రూ.13,500లకు పెంచింది. రూ.5లక్షల వరకు వారికి పదవీ విరమణ ప్రయోజనాలు అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అంగన్ వాడీ సిబ్బంది ఉన్నారన్న సంగతే మర్చిపోయి ప్రవర్తిస్తోంది. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం అంగన్ వాడీ సిబ్బంది వారికి రావాల్సిన గ్రాట్యుటీల కోసం పోరాడుతుంటే, ముఖ్యమంత్రి మొద్దునిద్ర పోతున్నారని విమర్శించారు.

## బెదిరించి దారికి తెచ్చుకోవాలనే ఆటలు ఇకపై సాగవు

న్యాయబద్ధమైన డిమాండ్లతోపాటు, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రోడ్డెక్కిన అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం పోలీసు నిర్బంధంతో కట్టడిచేయాలని ప్రయత్నిస్తోందని సునీత విమర్శించారు. రాష్ట్రమేమీ జగన్మోహన్ రెడ్డి జాగీరు కాదు. అంగన్ వాడీ సిబ్బందికి మెమోలు జారీచేసి, వారిని భయపెట్టాలని చూస్తున్న జగన్మోహన్‌రెడ్డికే త్వరలో వారంతా మెమోలు జారీచేస్తారు. నిన్నటినుంచి అంగన్‌వా డీ సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు దిగారు. ఇంతకుముందు కూడా అంగన్‌వాడీ సిబ్బంది ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపిస్తే, జగన్మోహన్ రెడ్డి వారిని దారుణంగా పోలీసులతో కొట్టించారు. మహిళలనే కనికరంలేకుండా బూటుకాళ్లతో తన్నించారు. అంగన్ వాడీ సిబ్బంది సమస్యలపై టీడీపీ సభ్యులు చట్టసభల్లో గళమెత్తడంతో, కేబినెట్ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఆనాడు ముఖ్యమంత్రి చెప్పారు. అలాచెప్పి అప్పుడు తప్పించుకున్నారని తరువాత అర్థమైంది. భయపెడుతూ, బెదిరిస్తూ నాలుగేళ్లుగా అంగన్‌వాడీలతో జగన్ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. మహిళలని చూడకుండా వారిని భయపెట్టి, తప్పించుకుందామని చూస్తున్న ముఖ్యమంత్రి ఆటలు ఎల్లకాలం సాగవు. అంగన్ వాడీలు దెబ్బతిన్న పులుల్లా ముఖ్యమంత్రిపై, ఈ ప్రభుత్వంపై తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని సునీత హెచ్చరించారు.

## పనిభారం పెంచి కావాలనే వేధిస్తున్నారు

అంగన్ వాడీ సిబ్బందికి అరకొర జీతం ఇస్తున్న ముఖ్యమంత్రి, అదికూడా సక్రమంగా నెలనెలా ఇవ్వడం లేదని సునీత విమర్శించారు. భవనాల అద్దె, ఇతర అలవెన్సులు అసలు చెల్లించడంలేదు. వారికి పెంచుతానన్న జీతాలు పెంచకుండా పనిభారం పెంచి, వారి జీవితాలు రోడ్డున పడేసేలా ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో అంగన్‌వాడీ సిబ్బందికి గ్రాట్యుటీ ఇస్తున్నారు. హర్యాణా, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలు అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలోనే అంగన్ వాడీ సిబ్బందిని బానిసల్లా చూస్తున్నారు.

అంగన్ వాడీ కేంద్రాలను గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి అక్కడి చిన్నారుల యోగక్షేమాలు పట్టించుకునే అంగన్ వాడీ సిబ్బందిపై కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. కావాలనే పనిభారం పెంచి, సక్రమంగా జీతాలు ఇవ్వకుండా వారిని హింసిస్తున్నారు. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అంగన్ వాడీ సిబ్బందిపై వేధింపులు ఎక్కువయ్యాయి. ఆఖరికి అంగన్ వాడీ సిబ్బందిని హత్యచేసేవరకు పరిస్థితులు వెళ్లాయని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎవరూ వ్యవహరించనంత దుర్మార్గంగా జగన్ వ్యవహరిస్తున్నారు

ప్రకాశం జిల్లాలో హనుమాయమ్మ అనే అంగన్ వాడీ కార్యకర్తను వైసీపీ నేత శ్రీనివాసరెడ్డి పట్టపగలు ట్రాక్టర్‌తో తొక్కించి చంపితే, ముఖ్యమంత్రి చలించలేదని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా పామర్రులో వైసీపీ ఎంపీటీసీ వేధింపులు తట్టుకోలేక, అన్నపూర్ణమ్మ అనే అంగన్ వాడీ కార్యకర్త పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. తనకు జరిగిన అవమానాలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఆమెకు ఎలాంటి భరోసా లభించలేదు.

అదీ ఈ ప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బందికి కల్పిస్తున్న రక్షణ. చిన్నారుల కోసం పనిచేసే అంగన్ వాడీ సిబ్బందిని రక్షించలేని జగన్మోహన్ రెడ్డి, సాధారణ మహిళల్ని రక్షిస్తారా? అంగన్ వాడీ సిబ్బంది మరణాలన్నీ ప్రభుత్వహత్యలే. మంత్రి ఉషశ్రీ చరణ్ తన శాఖలో జరిగే దారుణాలపై స్పందించకుండా మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని, అనంతపురం జిల్లాలో భూకబ్జాలు చేసుకుంటూ సంపాదించే పనిలో నిమగ్నమయ్యారు. సాటిమహిళలను చంపేస్తున్నా, వేధిస్తున్నా మహిళగా స్పందించే తీరిక కూడా మంత్రి ఉషశ్రీ చరణ్ కు లేకపోవడం నిజంగా సిగ్గుచేటు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి వ్యవహరించనంత దుర్మార్గంగా జగన్మోహన్ రెడ్డి అంగన్ వాడీ సిబ్బంది విషయంలో వ్యవహరిస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## న్యాయబద్ధమైన డిమాండ్లను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలి.

రాష్ట్రంలోని 1.20లక్షలమంది అంగన్ వాడీ సిబ్బంది ఆగ్రహించి రోడ్డెక్కితే ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం ఎక్కడుంటాయో ఆలోచించుకోవాలని సునీత అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ముట్టడికి వారు సిద్ధమైతే జగన్మోహన్ రెడ్డిని కాపాడటం ఎవరి తరం కాదు. వేలాదిమంది అంగన్‌వాడీ మహిళలు న్యాయంకోసం రోడ్లపై పడుకుంటే, ముఖ్యమంత్రి చిరునవ్వులు చిందిస్తూ తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోతున్నారు.

అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు అందించే ఆహారం కూడా నాణ్యంగా ఉండటంలేదు. నిత్యావసరాల ధరలు, గ్యాస్ , విద్యుత్ ఛార్జీలు పెరిగినా, అంగన్ వాడీసిబ్బందికి ఇచ్చే జీతాలు, ఇతర అలవెన్సులు ప్రభుత్వం పెంచకపోవడం దుర్మార్గం. మాట్లాడితే నా అక్కచెల్లెమ్మలు అని చెప్పే జగన్మోహన్ రెడ్డి బాలింతలకు కూడా నాణ్యమైన ఆరోగ్యకర ఆహారం అందించకపోతే, అంగన్ వాడీ సిబ్బంది సొంతసొమ్ముతో ఎన్నాళ్లు అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతారు? పనికిరాని నాలుగైదు రకాల ట్యాబ్‌లు ఇచ్చి, వివరాలు నమోదుచేయండి అంటే ఆ పనిఎప్పుడు చేస్తారు..

అంగన్ వాడీ కేంద్రాలను ఎప్పుడు చూసుకుంటారు? టీడీపీ ప్రభుత్వం అంగన్ వాడీ కార్యకర్తల సేవల్ని గుర్తించింది కాబట్టే, వారికి న్యాయంచేసింది. జగన్మోహన్ రెడ్డి వచ్చాకే వారి పరిస్థితి దారుణంగా తయారైంది. అంగన్ వాడీ సిబ్బంది నియామకంలో కూడా జగన్మోహన్ రెడ్డి వర్గ, మత, పార్టీలు చూస్తున్నారు.

అంగన్ వాడీ సిబ్బంది తమ డిమాండ్లు పరిష్కారంకోసం 36గంటల దీక్షకు పిలుపునిస్తే ముఖ్యమంత్రి, సంబంధిత శాఖామంత్రి తమకేమీ పట్టనట్టు చోద్యం చూస్తారా? నేరచరిత్ర ఉన్న ముఖ్యమంత్రి పాలనలో మంత్రులుకూడా నేరాలు, అవినీతి, అక్రమార్జనలోనే మునిగిపోతున్నారు. అంగన్ వాడీ సిబ్బంది చనిపోతున్నా, అంగన్ వాడీ కేంద్రాలు మూతపడే పరిస్థితిలో ఉన్నా మంత్రి పట్టించుకోరు. ముఖ్యమంత్రి తక్షణమే అంగన్ వాడీసిబ్బంది న్యాయబద్ధమైన డిమాండ్లను, ఎన్నికలకు ముందు వారికిచ్చిన హామీలను పరిష్కరించాలని సునీత డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# హంతకులకు హారతులు పట్టడం సిగ్గుచేటు

**- దళితుడిని చంపిన అనంతబాబు సభకు ప్రభుత్వ మద్దతా?**

**- అనంతబాబుకు జగన్ అచ్చోసి వదిలినట్లున్నారు**

**- టీడీపీ నేత, మాజీమంత్రి జవహర్ విమర్శ**

**అమరావతి (చైతన్యరథం):** దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ నేత అనంతబాబుకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలకడం బడుగు బలహీనవర్గాలను అవమానించడమేనని టీడీపీ నేత, మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. అనంతబాబు చేతిలో హతమైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం సంతాప సభకు గతంలో అనుమతించని ప్రభుత్వం ఇప్పుడు నిందితుడు అనంతబాబు సభకు ఎలా అనుమతి ఇస్తుందని మంగళవారం ఒక ప్రకటనలో జవహర్ ప్రశ్నించారు. దళితులపై మారణకాండను ప్రోత్సాహించటమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిగా పెట్టుకున్నట్లున్నారని జవహర్ విమర్శించారు. దళితులను చంపినోడికి సన్మానాలు చేయించటం జగన్‌కే చెల్లిందన్నారు. అనంతబాబుకు వైసీపీ నేతలు మద్దతుగా నిలవడం దళితులను వంచించడం కాదా? గంజాయి, గ్రానైట్, సారా వంటి అక్రమ వ్యాపారాలను యధేచ్ఛగా కొనసాగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకు సభలు, సమావేశాలంటూ అనంతబాబు హడావుడి చేస్తున్నాడు. తనే డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపానని



ఒప్పుకున్న వ్యక్తికి సభలు పెట్టుకునేందుకు అనుమతులివ్వడం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ. తాడేపల్లి ప్యాలెస్‌కు మూటలు తరలిస్తున్నందుకే అనంతబాబు లాంటి వ్యక్తుల ఆగడాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. కూనవరం బహిరంగ సభకు ప్రత్యేకంగా బస్సులు కేటాయించి జనాన్ని సమీకరించడం దళితులను అవమానించడం కాదా? ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై పోరాటాల కోసం చేపట్టే కార్యక్రమాలకు బస్సులివ్వమంటే అనుమతించని ప్రభుత్వం అనంతబాబు సభకు మాత్రం అడక్కముందే బస్సులివ్వడం దేనికి సంకేతం? కూనవరంలో బహిరంగ సభ పెట్టింది ఎవరి కోసం? ఒక నేరస్తుడి బహిరంగ సభకు వందల మంది పోలీసులను బందోబస్తుకు ఏర్పాటు చేయడం దేనికి సంకేతం? హత్యకేసులో నిందితుడైన అనంతబాబు సభకు అనుమతి ఎలా ఇచ్చారు? ప్రధాన రహదారిపై ప్రజలకు ఇబ్బంది కలిగేలా అనుమతి ఎలా ఇస్తారు? బహిరంగసభకు అనుమతి ఇవ్వొద్దని దళిత సంఘాలు, ఆదివాసీ సంఘాలు ఆందోళన చేసినా పట్టించుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా అనుమతులివ్వడం దళితులను అవమానించడమే. పంచ్ ప్రభాకర్ లాంటి వ్యక్తులతో ఒకవైపు మాల, మాదిగలను అవమానిస్తూ.. మరోవైపు అనంతబాబులాంటి ఖూనీకోర్లను దళితులపైకి ఉసిగొల్పుతున్నాడు. దళితుడిని పొట్టనపెట్టుకున్న వైసీపీకి బుద్ధి చెప్పడానికి దళితులు, దళిత సంఘాలు ఐక్యం కావాలి. వైసీపీని నమ్మి ఓట్లేసిన వారినే చంపేస్తున్నారు. నమ్మించి గొంతులు కోస్తున్నారు. వరప్రసాద్ శిరోముండనం వైసీపీ నాయకుల కనుసన్నలలోనే జరిగింది. సాక్షాత్తు రాష్ట్రపతి కలుగచేసుకున్నా న్యాయం జరగలేదు. దళితులు ఈ జగన్ పాలనలో ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకాల్సి వస్తోంది. అనంతబాబు అహంకారానికి త్వరలోనే ప్రజలు బుద్ధిచెపుతారు. ఇన్ని దారుణాలు జరుతుతున్నా దళిత నాయకులు ఎందుకు మౌనంగా వున్నారు. కలిసి పోరాడాల్సిన సమయమిదే. జగన్ ముసుగు తొలిగింది. జగన్ పాలనలో దళితులపై 250 పైగా దాడులు జరిగాయి. ఇకనైనా ఎదిరించకపోతే మరిన్ని దాడులు చేస్తామని వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వంపై పోరుకు నిరుద్యోగ యువత సిద్ధం

**- ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు -**

**అమరావతి (చైతన్యరథం):** ఉద్యోగ నియామక ప్రకటనలు జారీ చేయని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి నిరుద్యోగ యువత సిద్ధంగా ఉన్నారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు స్పష్టం చేశారు. బడుగు బలహీనవర్గాల యువతకు ప్రభుత్వ ఉద్యోగం సాధించటం అనేది ఒక ఆశయం, ఆ ఆశయ సాధనకు రాత్రింబవళ్ళు పుస్తకాలతో కుస్తీ పట్టి విజయం సాధించేందుకు అలుపెరగని పోరాటం చేస్తారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ (టీడీపీ) వేపాడ చిరంజీవిరావు అన్నారు. కానీ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం నుంచి గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్లు అనుకున్నంత స్థాయిలో రావడం లేదు. ఇచ్చిన ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు భౌతిక పరీక్షలు (ఫిజికల్ టెస్టు) ఎప్పుడు నిర్వహిస్తారో అతీగతీ లేదు. ఈ ప్రభుత్వ ఏలుబడిలో ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ అని అట్టహాసంగా ప్రకటించినప్పటికీ ఆచరణలో సంపూర్ణంగా విఫలం చెందారని మంగళవారం ఒక ప్రకటనలో చిరంజీవిరావు పేర్కొన్నారు. విజ్ఞాన ఆలయాలుగా భాసిల్లే యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలు భర్తీకాక విద్యావిహీనతతో కూనరిల్లుతున్నాయి. దీనివల్ల జాతీయ స్థాయిలో రాష్ట్ర యూనివర్సిటీల ర్యాంకులన్నీ దిగజారిపోతున్నాయి.



ఆచార్యులు లేకపోవడంతో నిరుద్యోగులను తయారీ చేసే కర్మాగారాలుగా యూనివర్సిటీలు మారిపోయాయి. గతంలో లక్షలాది టీచర్ పోస్టుల భర్తీ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. లక్షలాది ఖాళీలను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ఉద్యోగ విరమణ వయస్సును ఎవరూ కోరకుండానే ఆకస్మాత్తుగా 60 నుంచి 62కు పెంచడం నిరుద్యోగుల పాలిట శరాఘాతమే. ఎన్నికల సంవత్సరమైనా నోటిఫికేషన్స్ ఇబ్బడి ముబ్బడిగా వస్తాయని నిరుద్యోగలోకం గంపెడాశతో ఎదురుచూస్తోంది. లక్షలాది విద్యార్థులు కోచింగ్ కోసం పట్టణాల్లో రూములు తీసుకుని సంవత్సరాల తరబడి అక్షరతపస్సు చేస్తున్నారు. ప్రభుత్వ కొలువు సాధించాలనే తమ చిరకాల వాంఛను నెరవేర్చుకునే అవకాశం కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని చిరంజీవిరావు పేర్కొన్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం ఉచిత పథకాలకు, అనర్హులకు లెక్కకు మించి విచ్చలవిడిగా డబ్బును ఖర్చు చేస్తోంది. అందువల్ల ఉద్యోగుల పదవీ విరమణ వయసును మళ్ళీ పెంచే యోచనలో ఉన్నట్లు గుసగుసలు విన్పిస్తున్నాయి. ఇదే నిజమైతే నిరుద్యోగ వర్గం ఉవ్వెత్తున లేచి ఉప్పెనలా ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతుంది. మేధావుల సేవలను ఏ సమాజమైతే ఉపయోగించుకోలేదో ఆ సమాజం అధఃపాతాళానికి చేరుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి జూనియర్, డిగ్రీ లెక్చరర్లు, ఏఈ పోస్టులు, గ్రూప్-2 ఉద్యోగాలు, మెగా డిఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్స్ జారీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగుపూలు పూయించాలి. లేనిపక్షంలో ప్రభుత్వం పై పోరుకు నిరుద్యోగ యువత సిద్ధంగా ఉన్నది. తక్షణమే ఈ ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు డిమాండ్ చేశారు.

# సైకో పాలన అంతంతోనే రాష్ట్రానికి విముక్తి

- మనమంతా సైనికులపై తరిమికొడదాం
- యువనేత లోకేష్ పాదయాత్ర అపూర్వ ఘట్టం
- చరిత్రలో ఓ నూతన అధ్యాయానికి శ్రీకారం
- ఇంకొల్లులో యువగళం సంఘీభావ యాత్రలో వక్తలు
- బాపట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**బాపట్ల (చైతన్యరథం)** : రాష్ట్రానికి పట్టిన సైకో జగన్ పాలనను అంతమొందించేందుకు యువనేత లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజలను సైనికులుగా సన్నద్ధం చేస్తూ ప్రజల ఆశీస్సులతో లక్ష్యం దిశగా పయనిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం ఇంకొల్లులో యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావ యాత్రను నిర్వహించారు. తొలుత ఇంకొల్లు మంఈ సందర్భంగా ఇంకొల్లు పర్చూరు మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు షేక్ శంషుద్దీన్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన ఫారుక్, దేవతోటి నాగరాజులు మాట్లాడుతూ.. యువనేత లోకేష్ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 153 రోజుల్లో రెండు వేల కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి అపూర్వ ఘట్టానికి తెరతీశారన్నారు. ప్రజా సమస్యలు తెలుసు కుంటూ... వారి భవిష్యత్తుకు హామీ ఇస్తూ... లక్షలాది మంది ప్రజలను కలుస్తూ రాబోయే యుద్ధ సంగ్రామానికి ప్రజల్లో చైతన్య నింపుతున్నారన్నారు. రాక్షస పాలన తీరుతెన్నులను ప్రజలకు వివరిస్తూ... రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం... ప్రజలను వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తూ వైసిపి అక్రమాలను ఎండగడుతూ... యువత యువత మహిళ ఉద్యోగులకు భరోసానిస్తూ... సాగుతున్న ఈ యాత్ర చరిత్రలో ఓ కల్కితరాయిగా మిగిలి పోతుందన్నారు. అనేక అడ్డంకులు అవరోధాలను ఎదుర్కొనే ప్రజాక్షేత్రంలో యువనేత లోకేష్ రారాజుగా నిలిచాడన్నారు. అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికి అండగా నిలిచిన ఘనత ప్రజాలదేనన్నారు. లోకేష్ ప్రజాదరణను చూసి వైసిపి నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పి ఆ ఒక్క ఛాన్స్ తోనే రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందన్నారు. చంద్రబాబును గెలిపిస్తే మన ఇంటికి సంపద వస్తుందని జగన్ రెడ్డిని గెలిపిస్తే మన ఇంటిలో ఉన్న సంపద అంతా తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న చంద్రబాబు సీఎంగా గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో తో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పి బంగాళాఖాతంలో కలపాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరగంధం అంజనేయులు, కొరిటాల సురేష్,సాంబయ్య, కర్రీ శ్రీను, మామిడిపాక హరి ప్రసాద్, మార్కె భాస్కర్, వెంకటేశ్వర్లు, నరేంద్ర, వెంకటేశ్వర్లు, రామకృష్ణ,సాంబయ్య, గంజి మణికంఠ, జీవన్ ,రాజేష్, మహిళా నాయకురాలు సంధ్య, జయమ్మ, రమాదేవి, శ్రీధర, బషీర్, గౌస్, నాగరాజు, జీవన్, కార్యకర్తలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం కాదది..
# ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజాస్వరం

- నందిగామలో తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర




**నందిగామ (చైతన్యరథం)**: 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర ఈ మాటతో తాడేపల్లి ప్యాలెస్ పిల్లికి గుండెల్లో గుబులు మొదలైందని, యువగళం కాదది... ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజాస్వరం అని నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే తంగిరా సౌమ్య వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర 2000 కీ.మీ పూర్తి చేసుకోవడాన్ని హర్షిస్తూ మంగళవారం పట్టణంలో సాంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నో అంక్షలు, షరతులు పెట్టి యువగళం పాదయాత్రను నిలువరించాలని జగన్ రెడ్డి ఎన్నో కుట్రలు,కుయుక్తులు చేశారని, అయినా లోకేష్ పట్టువదలకుండా యాత్ర సాగిస్తున్నారని అన్నారు. నారా లోకేష్ సంకల్పబలం గొప్పదని, సహకరిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్రే నని లోకేష్ ఎప్పుడో వెల్లిడించారు. కానీ అధికార పార్టీ అడ్డంకులు సృష్టిస్తూనే ఉంది. కాగా 153వ రోజు నెల్లూరు జిల్లా కావలి నియోజక వర్గం కొత్తపల్లి గ్రామం వద్ద 2000 కీ.మీ మైలురాయి చేరుకోవడం అభినందనీయం. అందరిలో ఒకడై అందరివాడై, వైసీపీ కీచకుల దుష్టశక్తులన్నింటినీ ఒంటి చేతితో తిప్పికొడుతూ.. 153 రోజులు పూర్తిచేసుకుని 2000 కిలోమీటర్ల మైలురాయిని లోకేష్... పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు.

# లోకేష్ పాదయాత్ర మాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది

**- 153 రోజుల్లో 2000 కి.మీ మేర యాత్ర చేయడం అభినందనీయం**
**- శుభాకాంక్షలు తెలిపిన భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ (చైతన్యరథం)**: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 153 రోజుల్లోనే 2000 కి.మీ మైలురాయిని చేరుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మంగళవారం యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో పాదయాత్ర చేపట్టారు. రుద్రవరం మండలం టి లింగం దిన్నెలో 2 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన ఆమె... ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసకుంటు వారికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్న యువనేత లోకేష్... ఇదే ఉత్సాహంతో లక్ష్యాన్ని చేరుకోవాలని అకాంక్షించారు. లోకేష్ యాత్ర తమకు ఎంతో స్ఫూర్తిని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్ర సృష్టిస్తుంది

- జగన్‌ను గద్దె దించి టీడీపీని అధికారం లోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధం
- జగన్ ప్రభుత్వ బాధితులకు అండగా ఉంటూ సాగుతున్న లోకేష్ పాదయాత్ర
- యువగళం పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావం
- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు




**రావులపాలెం (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్రను సృష్టిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రావులపాలెంలో చేపట్టిన సంఘీభావ యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనలో ప్రజలు విసుగెత్తిపోయి వున్నారని, జగన్ గద్దెను దించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. లోకేష్ పాదయాత్రలో ఇదే తేటతెల్లం అవుతుందని అందుకే యువగళం పాదయాత్ర జన ప్రభంజనమై సాగుతుందని అన్నారు. జగన్ పాలన అంతా కబ్జా పాలన,అవినీతి పాలనా,పన్నుల మోత పాలనా,ధరల మోత పాలనతో ప్రజలకు భారంగా మారిందని అన్నారు. జగన్ మాయ మాటలతో మోసపోయిన వారికి భరోసా ఇస్తూ,జగన్ ప్రభుత్వ బాధితులకు అండగా వుంటూ సాగుతున్న లోకేష్ పాదయాత్ర ప్రజా యాత్రగా మారిందని అన్నారు.సైకో పోవాలి సైకిల్ రావాలి అని తెలుగుదేశం పార్టీ నినాదం ఇస్తే అదే ప్రజా నినాదం అయ్యిందని తెలిపారు.కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక దోపిడీ ఎక్కువైపోయిందని, నియోజకవర్గం ప్రజలు కూడా సమయం కోసం వేచి చూస్తున్నారని వైసీపిని ఇంటికి సాగనంపేందుకు సిద్దంగా వున్నారని అన్నారు.వైసీపి అవినీతి,అరాచక పాలన వ్యతిరేకించి ఆ పార్టీ వారు సైతం తెలుగుదేశం పార్టీలో ఇటీవలే భారీ సంఖ్యలో చేరడం దీనికి నిదర్శనం అన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రకటించిన నాటి పేదల నుండి విశేష స్పందన వస్తుందని తెలిపారు.భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా మహిళలు,రైతులు, యువత, నిరుద్యోగుల జీవితాలు బంగారు బాటలుగా మారుతాయని ప్రజలు విశ్వసించారని అన్నారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన చేయడం ఖాయమని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగురైతు నాయకులు, మహిళలు, యువత తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

**- 372 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్**



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 712 మంది కడుపునిండా భోజనం చేశారు. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్వర్యం లో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనారా లోకేష్ ,టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 372వ రోజు జగ్గయ్యపేట నియోజక వర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే బిక్కిన ఉమా మహేశ్వరరావు పేరున వారి కుమారుడు బిక్కిన ముత్యంజయ ప్రసాదు మరియు వారి మనమరాళ్లు భవ్య, ఆద్యల వితరణతో అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధా కృష్ణ , పద్మనాభుని కుటుంబరావు, కొల్లి మార్షల్ స్టాలిన్, కంచేటి గీతారాణి, నాదెండ్ల జనార్ధన్ యడ్లపల్లి పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో యడ్లపల్లి రాంబాబు, ఈమని చిట్టి, పితాని శ్రీనాథ్, షేక్ షరీఫ్ షేక్ అక్బర్ కుంభ కోటి, వేట వెంకయ్య, ప్రసాదపు మురళి, సర్వేపల్లి శ్రీనివాసు, సూరా సతీష్, శ్రీకాకుళం హరి, మెకానిక్ సత్యం, భువనగిరి కరుణాకర్, గౌస్, స్టాఫ్ షేక్ నాగుల్ మీర, మహంకాళి సుధాకర్, సైదా, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి పల్లెలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతుల నిరసన



**లింగారెడ్డి (చైతన్యరథం):** కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు నిరసన చేపట్టారు. రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఇన్పుట్ సబ్సిడీ క్రాఫ్ ఇన్సూరెన్స్ డబ్బులు తమకు పడడం లేదని మహిళ రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి అధికారులను లోపలి పోనీకుండా తమ ఆవేదన వినాలని అధికారులకు తెలియజేశారు. ఊరిలో కొంతమందికి ఇన్సూరెన్స్ డబ్బులు పడ్డాయని మాకు ఎందుకు పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువగళం సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట



**పాతపట్నం (చైతన్యరథం):** తెలుగుదేశం ప్రధానకార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కి. మీ మైలు రాయిని దాటడంతో పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం మారేడుకోట గ్రామా పంచాయతీ పరిధిలో గల కొత్తమారేడుకోట, పాత మారేడుకోట, సవరపోలూరు, నాయుడు పోలూరు, చీడిపాలెం గ్రామాల్లో "యువగళం సంఘీభవ పాదయాత్రలో" మెలియాపుట్టి మండల తెదేపా నాయకులతో కలసి పాల్గొని తదుపరి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామా ప్రజలకు మినీమేనేఫెస్టోని తెలియపరిచిన పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి. కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జ్లు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో టీడీపీదే అధికారం

- యువగళం పాదయాత్ర నేటితో 2 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో పాదయాత్ర
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, యువనేత పాలకుర్తి దివాకర్ రెడ్డి

**మంత్రాలయం (చైతన్యరథం):** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారం లోకి వస్తుంది అని ప్రజలకు మంచి రోజులు వస్తాయి అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పాలకుర్తి తిక్కారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపుతాం అని పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర నేటితో రెండు వేలు కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో యువగళం పాదయాత్రకు మద్దతుగా సంఘీభావం తెలియజేస్తూ కౌతాళం మండలం చిర్తపల్లి గ్రామం నుండి ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి (ఈరన్న) దేవస్థానం వరకు నాలుగు మండలాలు అన్ని గ్రామాలు నాయకులు, కార్యకర్తలుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్,యల్లారెడ్డి, చావిడి వెంకటేష్,వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపు సుల్తాన్, జిల్లా కార్యదర్శి రహ్మాన్, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, తెలుగు యువత నాడిగేని మహదేవ్,విజయ రామిరెడ్డి, ఈరయ్య, ఆశోక్ రెడ్డి, నూగురు నాగేష్, చిన్న భూంపల్లి నరసింహులు, జంపాపురం క్రిష్ణ రెడ్డి, వందగల్ నరసింహులు, పల్లేపాడు చంద్ర,బిసి సాధికారిక రాష్ట్ర సభ్యులు కురువ మల్లికార్జున, సిద్దు, బానుప్రకాష్, డాక్టర్ రాజానంద్, శివప్పగౌడ్, నరసింహులు, దోడ్డన్నగౌడ్, తిక్క స్వామి, రంగస్వామి, సురేష్, తిప్పలదోడ్డి సర్పంచ్ మల్లయ్య,మీసేవా ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, బెళగల్ సర్పంచ్ రామయ్య, రంగారెడ్డి, గోపాల్, నర్సరెడ్డి,యస్ సి సెల్ జిల్లా నాయకులు రాజాబాబు,బోగ్గుల నరసన్న, సురేంద్ర, ఏరిగేరి వీరేష్,యం పి టి సి సభ్యులు రాజు, దావీదు, ఈరేష్,బోడ్డన్న,ప్రకాష్ , ఐ టిడిపి బృందం సల్మాన్ రాజు, భూంపల్లి నీలకంఠ,లక్ష్మారి చిదానంద, దుద్ది నాగేష్,ఐరన్ గల్ బసవరాజు,అగసునూరు అంజినరెడ్డి, టి యన్ యస్ ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్ర, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## సరికొత్త రికార్డు సృష్టించబోతున్న నారా లోకేష్

- మడకశిరలో సంఘీభావ యాత్ర చేపట్టిన గుండుమల తిప్పేస్వామి




**మడకశిర (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కి.మీ లు పూర్తి చేసుకోవడం హర్షణీయమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. మంగళవారం లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా నియోజకవర్గంలోని విరుప సముద్రం నుంచి అమరాపురం వరకు టీడీపీ నేత పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. లోకేష్ పాదయాత్రతో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు సాధికార సంఘాల నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డంకులను అధిగమిస్తూ విజయవంతంగా యువగళం పాదయాత్ర

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర, మన అందరి ఆశీర్వాదంతో అన్ని రకాల అడ్డంకులను అధిగమిస్తూ...విజయవంతంగా 2000 కిలో మీటర్ల మైలు రాయికి చేరినందున అందుకు సంఘీభావంగా అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో అనంతపురం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి ఆర్ట్స్ కళాశాల దగ్గర ఉన్నటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు పాదయాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు జంభాపురం రమణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలుకా కార్యవర్గ సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



## యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి

**పత్తికొండ (చైతన్యరథం):** పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెయి.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 2000కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం రాతన గ్రామం నుండి పత్తికొండ పట్టణం మార్కెట్ యార్డ్ దగ్గర గల ఎన్టీఆర్ సర్కిల్ వరకు దాదాపుగా 5 కీ.మీ మేర పాదయాత్రకు సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కమిటీ నాయ కులు, పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, వివిధ అనుబంధ కమిటీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



ప్రాంతీయం

చైతన్యరథం

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుంది

- వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు
- లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ప్రత్తిపాటి పుల్లారావు పాదయాత్ర



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ప్రజల గుండెచప్పుడు విని వారికి భరోసా ఇచ్చేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర రెండు వేల కిలోమీటర్ల మైలురాయిని చేరు కున్న సందర్భంగా చిలకలూరిపేట నియోజక వర్గం లో పుల్లారావు సంఘీభావ పాదయాత్ర నిర్వహిం చారు. గణపవరం బొడ్డురాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించి నాదెండ్ల వినాయకస్వామి ఆలయం వద్ద ముగిం చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. మార్గం మధ్యలో చిలక లూరిపేట బైపాస్ వంతెన వద్ద సెల్ఫీ దిగి వైసీపీ ప్రభుత్వానికి, మంత్రి రజినికి సవాలు విసిరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లా డుతూ... రాష్ట్ర మంతటా నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రహ్మరథం పడుతు న్నారని.. యువ గళం జనగళంగా మారి ప్రకంపనలు సృష్టిస్తోం దని.. యువగళం జన సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నారా లోకేశ్‌ను అన్ని వర్గాల ప్రజలు అక్కున చేర్చుకుని ఆదరి స్తున్నారని.. కుల, మత ప్రాంతాలకు అతీతంగా పాదయాత్రను ఆదరిస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత వైసీపీకి పునరావాసం కారాగారాలేనని.. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ప్రజాగ్రహం కనిపిస్తుందన్నారు. నాలుగేళ్ల నరకం పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ప్రత్తిపాటి పేర్కొ న్నారు. దేశంలో ఎవరూ చేయనటువంటి పాద యాత్రను లోకేశ్ చేసి చరిత్ర సృష్టిస్తున్నారం న్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటేసిన వారు కూడా లోకేశ్‌కు మద్దతు తెలిపి తమ బాధలు చెప్పుకుంటు న్నారని తెలిపారు. పరిపాలన చేతకాక జగన్ చేతులెత్తేశారని... చంద్రబాబు ముఖ్యమంత్రి అయి తేనే ఈ రాష్ట్రానికి పట్టిన పీడ వదులుతుందని, రాష్ట్ర ప్రజానీకం మొత్తం భావిస్తుందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగితే కనీసం సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్లలేదని ప్రత్తిపాటి తెలిపారు. మంత్రి విడదల రజిని ధనదాహానికి చిలకలూరిపేట బైపాస్ ముందుకు కదలడం లేదని.. బైపాస్‌ను ఎందుకు పూర్తి చేయటం లేదో మంత్రి తెలపాలని డిమాండ్ చేశారు. మంత్రి రజిని ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియదని... ప్రజలకు అందుబాటులో ఉండరని... కనీసం వారి పార్టీ నాయకుల ఫోన్లకు కూడా స్పందించరని అన్నారు. ఇసుక, మట్టి, కంకర అన్నింటిలో మంత్రి రజిని కుటుంబం దోచు కుంటుందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తోందని... చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ముందుకు సాగుతున్న యువనేత

- వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర



**కాకినాడ /ప్రత్తిపాడు (చైతన్యరథం):** యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. సత్య ప్రభ రాజా స్వగృహం నుండి జాతీయ రహదారిపై ఉన్న చెక్ పోస్ట్ వరకు కొనసాగిన ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడుతూ... నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి 153 రోజులు కావస్తోందని, సుమారు 53 నియోజకవర్గాలలో 1297 గ్రామాల్లో సాగిన పాదయాత్ర 2000 కిలోమీటర్లు దూరం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అరాచక శక్తుల పాలన చూసి ప్రజలు పడుతున్న బాధలు చూసి రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వ అడ్డంకులు, ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, విరామం లేకుండా పాదయాత్ర విజయవంతంగా కొనసాగడం హర్షణీయమన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను లోకేష్ ఎండగట్టడంతో పాటు... వివిధ వర్గాలతో ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించి వారి కష్ట, నష్టాలు తెలుసుకుంటున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి గురించి ముందుగానే శిలాఫలకాలు వేస్తూ ప్రజల్లో భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు : మాజీ ఎమ్మెల్యే పార్థసారధి



**పెనుకొండ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, బూడిదగడ్డపల్లి షిర్డీసాయి బాబా ఆలయంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయ వంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి తరుపున ఆయన అల్లుడు శశిభూషన్ పాల్గొన్నారు. అనంతరం బూడిదగడ్డపల్లి నుండి గుమ్మయ్యగారిపల్లి క్రాస్ వరకు భారీ సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## గన్నవరంలో నారా లోకేష్ కు సంఘీభావ పాదయాత్ర



**గన్నవరం (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 2000 కి.మీ ల మైలురాయిని పూర్తి చేసు కున్న సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలోని బాపుల పాడు మండలం వేలేరు అడ్డరోడ్డులోని వినాయక స్వామి ఆలయం నుండి హనుమాన్ జంక్షన్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయం వరకు గన్నవరం టీడీపీ నేతలు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య ), నియోజకవర్గం పరిశీలకులు వద్రణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కృష్ణాజిల్లాలో జరుగబోయే ..
# 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సుయాత్రను విజయవంతం చేయండి

- రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర



విజయవాడ (చైతన్యరథం): కృష్ణా జిల్లాలో చేపట్టబోయే భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు పెద్దఎత్తున మద్దతు పలకాలని, కృష్ణా జిల్లా పార్లమెంటులో ఉన్న మహిళలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర కోరారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మహానాడు వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహాశక్తి పథకం ద్వారా మహిళలకు భరోసా, భద్రత కల్పించే విధంగా తీసుకున్న నిర్ణయాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ సంవత్సరానికి 15,000 రూపాయలు చొప్పున ప్రభుత్వమే సాయం చేస్తుందన్నారు. ఆడబిడ్డనిధి ద్వారా ఇంట్లో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు మహిళలకు ఎంతమంది ఉంటే అంత మందికి నెలకు 1500 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు... రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలన నిత్యం ప్రజలకు నరకం చూపిస్తోందని, ధరలు పెరగడంతో సామాన్యులు బతికే పరిస్థితి లేదన్నారు. ప్రజలపై ఇప్పటికే ఎనిమిదిసార్లు విద్యుత్ భారాలు మోపడంతో పాటు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని అన్నారు. జగన్ పాలనలో పేదలు మరింత పేదలుగా మారిపోయారని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుచిత్ర వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు భూక్య సౌజన్య, బొప్పన నీరజ,యడ్లపల్లి నలిని తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

### ఎమ్మిగనూరులో యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర



**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** టీడీజీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కి.మీ మైలురాయి పూర్తి చేసుకోవడంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి ఆదేశానుసారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ కమిటీ మార్కెట్ రోడ్ దగ్గర నుండి శివసర్కిల్ వరకు టీడీపీ శ్రేణులు యువగళం పాదయాత్ర చేపట్టారు. అలుపెరగని యోధుడిలా లోకేష్ చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

విద్యుత్ బిల్లులు తగ్గాలంటే చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావాలి... నిత్యావసర సరుకుల ధరలు తగ్గాలంటే చంద్రబాబు మళ్ల చంద్రబాబే రావాలన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఐటీడీపీ కార్యదర్శులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర



**గుడివాడ (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కి.మీ మైలురాయి చేరుకోవడం ఆయనలోని పట్టుదలకు, అకింతభావానికి నిదర్శమని గుడివాడ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం స్థానిక బైపాస్ రోడ్ చేపల మార్కెట్ నుండి నెహ్రూ చౌక్ వరకు పాదయాత్ర చేసిన ఆయన లోకేష్ కు తన సంఘీభావం తెలియజేశారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విస్రం దానియేలుకు ఘన వీడ్కోలు

### - నివాళులర్పించిన తెదేపా నాయకులు

**విజయవాడ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గ 17వ డివిజన్ పార్టీ అధ్యక్షులు విస్రం దానియేలు మృతదేహానికి తెదేపా శ్రేణులు పెద్దఎత్తున నివాళులర్పించి, ఘన వీడ్కోలు పలికారు. విస్రం దానియేలు ఇటీవల బ్రెన్ స్ట్రోకు గురై గత కొన్ని రోజుల నుంచి ఎన్.ఆర్.ఐ హాస్పటల్లో చికిత్స పొందుతూ మంగళవారం నాడు మృతిచెందగా రాణీగారితోటలో నేడు వేలాదిమంది తెదేపా శ్రేణులు, పార్టీ నాయకులు, అభిమానుల మధ్య పెద్ద ఎత్తున అంతిమయాత్ర జరిగింది. ఈ అంతిమ యాత్ర ప్రకాష్ నగర్ లోని డానియేలు స్వగృహం నుంచి ర్యాలీగా మొదలై రాణిగారితోటకు చేరుకుంది. రాణిగారితోటకు చేరుకున్న డానియేలు భౌతికకాయానికి తెదేపా నాయకులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎం.పి కేశినేని నాని, వర్ల రామయ్య, నెట్టెం రఘురామ్, పరుచూరి అశోక్ బాబు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్. రాజు, గన్నే నారాయణ ప్రసాద్ (అన్న), వాసం మునియ్యలు హాజరై డానియేలు భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి నివాళు ర్పించారు. నియోజకవర్గం లోని ముఖ్యనాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధసంఘాల నాయకులతో పాటు పలువురు పాల్గొని నివాళులర్పించారు. రాణిగారితోట నుంచి స్వర్గపురి వరకు ఈ అంతిమయాత్ర కొనసాగింది. అంతిమయాత్ర ముంగిపు వరకు గద్దె రామమోహన్ యాత్రలో పాల్గొన్నారు. ఈ అంతిమయాత్రలో వేలాది మంది హాజరై పూలమాలలు వేసి, స్లోగన్స్ ఇస్తూ, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి కన్నీటి వీడ్కోలు పలికారు.



చైతన్యరథం

# భవిష్యత్తుకు భరోసా లోకేష్ యువగళం

▲ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర



గుంటూరు (చైతన్యరథం) : జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచక పాలనను ఎండగడుతూ, భవిష్యత్తుపై ప్రజలకు భరోసానిస్తూ సాగుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమకాలీన రాజకీయాల్లో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టిస్తోందని గుంటూరు పశ్చిమ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఉద్ఘాటించారు. యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా యువనేతకు శుభాకాంక్షలు తెలియచేస్తూ వారికీ సంఘీభావంగా గుంటూరు నగరంలో రవీంద్ర ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర వందలాది మంది టీడీపీ శ్రేణులతో సాయి బాబా రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ఎన్ని అటంకాలు, అవరోధాలు సృష్టించినా ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా 2000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకోవటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రెట్టించిన ఉత్సాహంతో పాదయాత్ర జరుగుతుందన్నారు. ఈ అబద్దాల ముఖమంత్రి చెప్పేవి అన్ని అబ్బద్దలే అని, శాసనసభ సాక్షిగా వారి తండ్రి జయంతి రోజున 3000కు పింఛను పెంచుతా అని మాట తప్పి మడమ తిప్పారని, నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడి గడిచిన నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలని దోచుకున్నాడని విమర్శించారు. అలానే జగన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజున రాష్ట్రంలో కరెంటు చార్జీలు తగ్గించి ప్రజలకు మేలు చేస్తా అని హామీ ఇచ్చి, ఇవాళ కరెంటు బిల్ చూస్తేనే షాక్ కొట్టే విదంగా చేసారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ రాబోయే ఎన్నికలలో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి మళ్ళీ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయాలని ఎదురుచూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, రాష్ట్ర నాయకులు మద్దిరాల మ్యాని, సుఖవాసి శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గా వారధికి తక్షణమే మరమ్మతులు చేయాలి

- ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు లేఖ రాసిన ఎంపీ కేశినేని నాని



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ కనకదుర్గ వారధి రహదారి దుస్థితిపై ఈనాడు పత్రికలో ప్రచురితమైన "చొచ్చుకొస్తున్నా...చొరవ చూపరేం?" కథనాలకు స్పందించి భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ (ఎన్ హెచ్ఏఐ) అధికారులకు విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని లేఖ రాశారు. కనకదుర్గా వారధిపై రోడ్డు దెబ్బ తిని, గుంతలు పడడం ఇనుప చువ్వలు బయట పడటం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి (ఆర్ఓ)శ్రీ. ఆర్. కె. సింగ్ కు లేఖ ద్వారా ఆయన వివరించారు. జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16) చెన్నై నుండి కోల్‌కతాకు అనేక నగరాలను కలుపడమే కాక, కనకదుర్గ వారధి విజయవాడ ప్రాంతంలో సాఫీగా రవాణా సాగడానికి ఎల్లప్పుడూ కీలకమైన మార్గం అని, ప్రస్తుతం ఆ రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం, భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని వివరంగా పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు తక్షణమే ఈ విషయంపై దృష్టి సారించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి తక్షణమే రహదారి మరమ్మత్తు మరియు పునరుద్ధరణ పనులు ప్రారంభించవలసిందిగా లేఖలో కోరారు.

## లోకేష్ ఉక్కు సంకల్పం ముందు అధికారపార్టీ ఆగడాలు సాగవు : మన్నే సుబ్బారెడ్డి

- డోన్ లో సంఘీభావ పాదయాత్ర




డోన్ (చైతన్యరథం): యువగళం పాదయాత్రకు అధికార పార్టీ అడుగడుగునా ఆటంకాలు సృష్టించినా లోకేష్ ఉక్కు సంకల్పంతో 2000 కి.మీ మైలురాయి చేరుకోవడం అభినందనీ యమని నియోజకవర్గ టీడీపీ నేత ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. ప్యాపిలి మండలం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్యాపిలి మండలం, రాచర్ల గ్రామం నుండి కంబగిరిస్వామి దేవస్థానం వరకు 6 కిలోమీటర్లు మేర పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కంబగిరిస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టీడీపీ నేతలు వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మన్నే సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

## లక్షలాది ప్రజల మనస్సులను గెలుచుకున్న నారా లోకేష్

- 'సైకో పోవాలి - సైకిల్ రావాలి' అంటూ నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలీ
- సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో లక్షలాది ప్రజల మనస్సులను గెలుచుకున్న నారా లోకేష్‌కి అభినందనలు తెలుపుతూ, యువగళం పాదయాత్ర 2,000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నందుకు సంఘీభావంగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురజాల మండల పార్టీ కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ మరియు గురజాల పట్టణ పార్టీ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల నియోజవర్గం లోని అన్ని మండలాలకు చెందిన మరి అన్ని గ్రామాలకు చెందిన వేలాదిమంది కార్యకర్తలు, అభిమానుల మధ్య గురజాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి కారంపూడి రోడ్డు, పాతపాటేశ్వరమ్మ గుడి, గాంధీ బొమ్మ సెంటర్, మాడుగుల రోడ్డు మీదుగా ఆర్ అండ్ బి బంగ్లా వరకు, తిరిగి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం లోని అన్ని మండలాల మండల పార్టీ కన్వీనర్లు, అన్ని మండలాలకు చెందిన, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని "సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీ చెయ్యడం జరిగింది.

ప్రాంతీయం

చైతన్యరథం

## అవమానించినోళ్లు..

# ఆశ్చర్యపోయేలా యువగళం ప్రస్థానం

- 2024లో గెలుపు టీడీపీదే..
- ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకే చంద్రబాబు సంకల్పం
- యువగళం 2000 కిలోమీటర్లు పూర్తైన సందర్భంగా పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర



**పామర్రు (చైతన్యరథం):** జనగళమే.. యువగళమై సాగిన నారాలోకేశ్ పాదయాత్ర 2000కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. జగన్ రెడ్డి పెయిడ్ ముఠా ఎన్నో రకాలుగా అవమానించి, అవహేళన చేసినా ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా సాగిందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రకు మద్దతుగా పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో పెదపారపూడి అంబేద్కర్ విగ్రహం నుండి గురివిందగుంట అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టారు. రెండు మూడు కిలోమీటర్లు నడవడానికే మనం అవస్థలు పడుతుంటే, నారా లోకేశ్ మండుటెండ, జడివానను కూడా లెక్క చేయకుండా 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఎంత మంది ఎన్ని రకాలుగా అవమానించినా, తనను తాను మార్చుకుంటూ ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న యుద్ధం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా, ఎన్ని కుట్రలు చేసినా 2024లో గెలవబోయేది తెలుగుదేశమే. ముఖ్య మంత్రి కాబోయేది చంద్రబాబే అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే తాజగా ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోని అమలు చేసి చూపించబోతున్నారు. మహిళా శక్తిని, యువతని, రైతాంగాన్ని గౌరవించుకుంటాం. బీసీలకు రక్షణ చట్టం, ప్రజలందరికీ సురక్షితమైన తాగునీటితో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేలా ప్రణాళిక రూపొందించాం. పూర్ టు రిచ్ అమలు చేయడం ద్వారా ప్రజల జీవితాలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం. 2047 నాటికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపేందుకు చంద్రబాబు సంకల్పం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, తెలుగు యువత నాయకులు, తెలుగు మహిళా నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేశారు.

---

## ప్రజా మద్దతుతో 2వేల కిలోమీటర్లు పూర్తిచేసుకోవడం సంతోషదాయకం

: జంగారెడ్డిగూడెంలో టీడీపీ నేతల పాదయాత్ర



**చింతలపూడి (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలో మీటర్లు చేరుకున్న నేపథ్యంలో చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో జంగారెడ్డి గూడెంలోని నిర్మలా ఆసుపత్రి నుంచి అశ్వ రావుపేట రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సంఘీభావయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న **టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ..** ఎన్నో అడ్డంకులు, సమస్యలతో ప్రారంభమైన యువగళం పాదయాత్ర ప్రజా మద్దతుతో నేటికి 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అని అనుకున్న టార్గెట్ 4000 కిలో మీటర్లలో సగం పూర్తి అయ్యింది అని ఎన్నో సభలు సమావేశాలు నిర్వహిస్తూ ఆయన ప్రజల్లోకి వెళ్తున్నారని అన్నారు.

**మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మాట్లాడుతూ..** అసలు నడుస్తాడా అని ఎగతాళి చేసారని కానీ నేడు 2000 కిలోమీటర్లు నడిచి తానేంటో లోకేష్ నిరూపించుకున్నాడని అన్నారు.. మరింత ఉత్సాహంతో మరో 2000 కిలోమీటర్లు నడవాలని కోరారు.

**జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ..** ఎంతో మంది ప్రజలు తమ సమస్యలను లోకేష్‌కి చెప్పుకోవడం లోకేష్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి భరోసా అని భవిష్యత్తులో లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, కోనేరు సుబ్బారావు, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, మాటూరి వెంకట్రామయ్య, గరిమెళ్ళ చలపతి, కిలారు సత్యనా రాయణ, శీలం రామచంద్రరావు, కొండ్రెడ్డి వీరాస్వామి, కొండ్రెడ్డి సోమరాజు, గద్దె శివ కోటేశ్వరరావు, ఘంటా శ్రీను, అద్దేపల్లి రవి, గొల్లమండల శ్రీనివాస్, ఇస్మాయిల్, గంటా రామారావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

## టీడీపీలో చేరిన పులివెందుల వైసీపీ నేతలు

⇦ ఆహ్వానించిన టీడీపీ నేత బీటెక్ రవి



**పులివెందుల (చైతన్యరథం) :** రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని భావించి పలువురు వైసీపీ కార్యకర్తలు, నేతలు టీడీపీలో చేరడం శుభసూచికమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వంపై విరక్తి చెంది నియోజకవర్గం వేంపల్లెలో వైసీపీకి చెందిన 30 కుటుంబాల వారు మంగళవారం బీటెక్ రవి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కలిసి కట్టుగా పనిచేసి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయాలని రవి కోరారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. పార్టీ విడుదల చేసిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రవి నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## యువగళం పాదయాత్రకు తిరువూరు నేతల సంఘీభావం




**తిరువూరు (చైతన్యరథం):** 153 రోజుల్లో 2000 కీ.మీ మేర పాదయాత్ర నిర్వహించి నారా లోకేష్ చరిరత సృష్టించారని నియోజకవర్గ టీడీపీ నేత శావల దేవదత్ పేర్కొన్నారు. ఈ మేరకు తిరువూరు నియోజకవర్గంలోని మునుకుల్ల గ్రామం నుంచి తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ వరకు యువగళం పాదయాత్రకు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# నల్లపాటి ఆధ్వర్యంలో .. అంబరాన్నంటిన యువగళం సంబరాలు

▲ వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ

**నరసరావుపేట (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం 2000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా.. నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) ఆధ్వర్యంలో యువగళంకు సంఘీభావంగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కొనకంచివారిపాలెం, రొంపిచర్ల, అన్నవరం రోడ్, తుంగపాడు, ఇక్కుర్తి, అల్లూరివారిపాలెం, లింగంగుంట్ల మీదుగా నరసరావుపేట పట్టణంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పట్టణంలోని గడియార స్తంభం, పల్నాడు రోడ్డులో ఉన్న టీడీపీ వ్యవస్థాపకులు, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నల్లపాటి రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బరంపేట మీదుగా జొన్నలగడ్డ వరకు ఈ బైక్ ర్యాలీ సాగింది. యువగళంకు సంఘీభావంగా పెద్ద ఎత్తున జరిగిన ఈ బైక్ ర్యాలీ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజాన్ని నింపింది. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ.. టీడీపీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే తెలుగుదేశంపార్టీ అప్పుడే అధికారంలోకి వచ్చిందా అనిపిస్తుందని, ఈసారి నరసరావుపేట నియోజకవర్గంలో ఎట్టిపరిస్థితు ల్లోనూ భారీ మెజారిటీతో తెలుగుదేశంపార్టీ విజయకేతనం ఎగురవేయబోతుందని ధీమా వ్యక్తం చేసారు. గత నాలుగు పర్యాయాలుగా నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ అధికారంలో లేనప్పటికీ.. ఉప్పెనలా దూసుకొస్తున్న నారా లోకేష్ యువగళంతో పార్టీ శ్రేణుల్లో, కేడర్ లో గెలుపుపై కొండంత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు



బొడ్డుపాటి పేరయ్య , పచ్చవ క్రిష్ణ తదితరులతో పాటు సుమారు 1500 మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# తాడేపల్లిలో యువగళం పాదయాత్రకు సంఘీభావం

▼ నారా లోకేష్ పాదయాత్రకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాల్సిన అవసరం ఉంది

**మంగళగిరి (చైతన్యరథం) :** ప్రజల మనస్సులు గెలుచుకుని విశేష ప్రజాదరణతో, ప్రజాకోటి దీవెనలు అందుకుంటూ కొనసాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్ల మైలు రాయి చేరుకున్న సందర్భంగా తాడేపల్లి పట్టణంలో మంగళవారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. తాడేపల్లి పట్టణంలోని 21వ వార్డు పార్టీ కార్యాలయం నుంచి మొదలైన పాదయాత్ర మహానాడు కట్ట మీదుగా మణిపాల్ హాస్పటల్ వరకు 3 కిలోమీటర్ల మేర పాదయాత్ర జరిగింది. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ పాదయాత్రలో నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు. పాదయాత్ర ప్రారంభం నుండి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా చివరి వరకు నడుస్తూ పాదయాత్రగా సాగారు. టీడీపీ మేనిఫేస్టో



హామీల ప్లకార్డులను ప్రదర్శిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి టీడీపీ మేనిఫేస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కృతనిశ్చయంతో పేదల కష్టాలు కన్నీళ్ళు తీర్చడం కోసం నారాలోకేష్ పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. జన ప్రభంజనాన్ని తలపిస్తూ రెట్టించిన ఉత్సాహంతో పాదయాత్ర ముందుకు సాగుతోందన్నారు. యువగళానికి ప్రజలనుంచి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోందని వ్యాఖ్యనించారు.

# వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనపై ప్రజాగళమే యువగళం పాదయాత్ర

▼ యువగళం పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుంది

▼ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైసీపీ ప్రభుత్వ నిరంకుస పాలనపై ఆంధ్ర రాష్ట్ర ప్రజల గళమే యువగళం పాదయాత్రని కాకినాడ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో దేవాలయం వీధి, వేణుగోపాల స్వామి అలయం నుండి దేవాలయం వీధి మీదుగా మసీద్ సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా, గోల్డ్ మార్కెట్ సెంటర్, తిలక్ స్ట్రీట్, మీదిగా భారీ ఎత్తున యువగళం పాదయాత్రకు మద్దతుగా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రజల గుండెచప్పుడు విని రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించడం జరుగుతుందని, రాష్ట్రమంతటా నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, యువగళం జనగళంగా మారి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవడం జరుగుతుందని, నారా లోకేశ్‌ను అన్ని వర్గాల ప్రజలు అక్కున చేర్చుకుని ఆదరిస్తున్నారని, కుల, మత ప్రాంతాలకు అతీతంగా పాదయాత్రను ఆదరిస్తున్నారని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, గదుల సాయిబాబా,దాసు, పెంకే శ్రీనివాస్, బచ్చు శేఖర్, తాజద్దీన్, ఖాన్, మల్లిపూడి దీపిక, తుమ్మల సునీత, నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.



ప్రాంతీయం

చైతన్యరథం

# లోకేష్ పాదయాత్ర పూర్తైతే వైసీపీ దుకాణం బంద్

▲ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**అమరావతి(చైతన్యరథం) :** నాయుడు కొడుకు నాయకుడై ప్రజా సేవకుడై ముందుకు సాగుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నారా లోకేష్ యువగళం 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపల్లిలో దేవినేని సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 153 రోజులుగా 53 నియోజక వర్గాల్లో పూర్తి చేసుకుని 2000 వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకొందన్నారు. రాయలసీమలోని అన్ని జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని.. నెల్లూరులో ఉత్సాహంగా సాగుతోందని అన్నారు. 3 వేలకు పైగా అర్జీలు తీసుకుని, అన్ని సామాజిక వర్గాలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తు ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. బీసీ, ఎస్సీలో ఎస్టీ, మైనారిటీ, బ్రాహ్మణ అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని తెలుసుకొని వారికి భరోసా ఇస్తున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ పరంగా వారికి భరోసా ఇస్తున్నారని అన్నారు. రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో అనే హామీ ఇస్తూ లోకేష్ బాబు ముందుకు సాగుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 1/3 నియోజకవర్గాల్లో లోకేష్ బాబు యువగళం పాదయాత్ర పూర్తయిం దని.. పాదయాత్ర పూర్తి అయితే వైసీపీ దుకాణం బంద్ అవుతుందని వ్యాఖ్యలు చేశారు. భవిష్య త్తుకు గ్యారెంటీలో చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క వర్గానికి అండగా ఉండే విధంగా మేనిఫెస్టో ప్రకటించారన్నారు. విజయదశమికి పూర్తి మేనిఫెస్టో వస్తే వైసీపీ బంగాళాఖాతంలో కలవడం ఖాయమని దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## భవిష్యత్తుకు భరోసా లోకేష్ యువగళం

గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల




**గిద్దలూరు (చైతన్యరథం):** వైసీపీ పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ, భవిష్యత్తు పై ప్రజలకు భరోసానిస్తూ సాగుతున్న టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమకాలీన రాజకీయాల్లో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టిస్తోందని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ఉద్ఘాటించారు. యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా యువనేతకు శుభాకాంక్షలు తెలియచేస్తూ వారికీ సంఘీభావంగా గిద్దలూరు పట్టణంలో అశోక్ రెడ్డి సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర టీడీపీ కార్యాలయం నుండి వందలాది మంది టీడీపీ శ్రేణులతో బయలుదేరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ అమెరికాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న లోకేష్ ఎర్రటి ఎండలో సామాన్యుల పక్షాన రాష్ట్ర భవిష్యత్తు కోసం వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేస్తుండడం అత్యంత సాహసోపేతమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సంఘీభావ యాత్రల్లో లక్షలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలు, యువతీ, యువకులు భాగస్వాములయ్యారన్నారు. లోకేశ్ పాద యాత్రలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను సాక్ష్యాధారాలతో బయట పెడుతుండటంతో వైసీపీ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. యువగళం ప్రజాబలమై, అవినీతి పాలన పై అంకుశమై ఉత్సాహంగా సాగుతొందన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన మళ్లీ రావాలని, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలని యువత సమరోత్సాహంతో కదం తొక్కుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం మండల అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మహిళా కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువగళం నినాదంతో దద్దరిల్లిన యర్రగొండపాలెం



**యర్రగొండపాలెం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపట్టిన యువకులం పాదయాత్ర 2000 కిలోమీటర్లు చేరుకున్న శుభ సందర్భంగా యర్రగొండ పాలెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో ఏర్పాటు చేసిన సంఘీభావ పాదయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. యువగళం వర్ధిల్లాలి... నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి... అనే నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో 2వేల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా మాజీ వైస్ చైర్మన్ మన్నే రవీంద్ర, పరిశీలకులు శ్రీనివాస్ ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.



టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీ నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి సందర్భంగా భీమవరం నియోజకవర్గంలో తోట సీతారామలక్ష్మి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ కార్యక్రమాలు

## అక్రమ కేసులకు బెదిరేది లేదు : టీడీపీ కుటుంబసభ్యులు

**విజయవాడ పశ్చిమ(చైతన్యరథం):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నటువంటి నిరంకుశ పాలనను, ప్రజా వ్యతిరేకతను, తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కుటుంబం సభ్యులు నాడు చేసినా ధర్నా కార్యక్రమంలో అరెస్ట్ అయి, నేడు కోర్టుకు వాయిదాకి హాజరైనారు. వైసీపీ ప్రభుత్వం పెట్టినటువంటి ఇటువంటి అక్రమ కేసులకు బెదిరేది, అదిరేది లేదన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ నాని ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఇంకా ఉధృతంగా ఈ వైకాపా ప్రభుత్వం చేస్తున్నటు వంటి ప్రజా వ్యతిరేక పాలనను, దౌర్జన్యాలను, నిరసిస్తూ మరింతగా పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ సైనికులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. మీరు పెట్టిన దొంగ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.



చైతన్యరథం

# సుప్రీంకోర్టులో ఆగస్టు 2 నుంచి జమ్మూ, కాశ్మీర్ పిటిషన్ల విచారణ



న్యూఢిల్లీ: జమ్మూ,కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఆగస్టు 2నుంచి రోజువారీ విచారణ జరుగుతుందని సుప్రీం కోర్టు మంగళవారం తెలిపింది. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ముందున్న పిటిషన్ల విచారణ ఆగస్ట్ 2వ తేదీ ఉదయం 10:30గంటలకు ప్రారంభ మవుతుంది,ఆపై సోమ,శుక్రవారాలు మినహాయించి మిగి లిన రోజుల్లో రోజువారీ ప్రాతిపదికన విచారణ కొనసాగు తుందని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి డీవై చంద్రచూడ్ తెలిపారు. బెంచ్‌లోని ఇతర సభ్యులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్. కేసులోని ఇరువర్గాలూ తమ వాదనలతో కూడిన అఫిడవిట్లను జూలై 27లోగా లిఖితపూర్వకంగా సమర్పించా లన్నారు.ఆతర్వాత ఎలాంటి అఫిడవిట్లను అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో కోర్టుకు సాయపడేందుకు న్యాయవాదులు ఎస్ ప్రసన్న, కాను అగర్వాల్‌లను సుప్రీంకోర్టు నియమించింది. ఆర్టికల్ 370 రద్దు నోటిఫికేషన్ తర్వాత జరిగిన పరిణామాలపై కేంద్రం తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ అదనపు అఫిడవిట్ దాఖలు చేసిందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడంవల్ల జమ్మూ, కాశ్మీర్‌లో శాంతి నెలకొందని కేంద్రం పేర్కొంది. జమ్మూ, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న ఆర్టికల్ 370ని 2019 ఆగస్టులో కేంద్రం రద్దు చేసింది. రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేసింది. ఆ తర్వాత జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్ల మెంటు ఆమోదించింది. ప్రభుత్వ చర్యను సవాల్ చేస్తూ న్యాయ వాదులు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, రిటైర్డ్ అధికారులు సుప్రీంకోర్టులో 23పిటిషన్లు దాఖలుచేశారు. కాగా ఈ కేసును చివరిసారి గా మార్చి 2020లో వేరే ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ విచారించింది. ఆ విచారణలో, ఈ విషయాన్ని ఏడుగురు న్యాయ మూర్తుల పెద్ద ధర్మాసనానికి పంపించేందుకు బెంచ్ నిరాకరించింది.

## ఈడీ చీఫ్‌కు సుప్రీంలో చుక్కెదురు

### పదవీ కాలం పొడిగింపునకు తిరస్కృతి

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) చీఫ్ గా సంజయ్‌కుమార్ మిశ్రా పదవీకాలాన్ని మూడో సారి పొడిగించడం చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు మంగళవారం స్పష్టం చేసింది. అయితే ఆయనను జూలై 31వరకు పదవిలో కొనసాగించ డానికి అనుమతించింది. ఆ తరువాత ఈడీకి కేంద్రం కొత్త చీఫ్‌ని నియమించాలని కోర్టుపేర్కొంది.ఎస్‌కే మిశ్రా పదవీ కాలం పొడిగించడం 2021లో తాము ఇచ్చి న తీర్పును ఉల్లంఘిస్తోందని సుప్రీం కోర్టు పేర్కొం ది. అయితే గ్లోబల్ టెర్రర్ ఫైనాన్సింగ్‌పై నిఘా ఉంచే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటి ఎఫ్) సమీక్ష మధ్యలో ఉన్నందున ఇప్పటికిప్పుడు ఈడీకి కొత్త డైరెక్టర్‌ను నియమించటం కష్టమని కేంద్రం ఆందోళన వ్యక్తం చేయడంతో జూలై 31 వరకు మిశ్రానే కొనసాగించవచ్చని కోర్టు తెలిపింది. నవంబర్ 2018లో మిశ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ చీఫ్‌గా నియమి తులయ్యారు. 60 ఏళ్లు నిండి న తర్వాత రెండేళ్లకు పదవీ విరమణ చేయాలి. కానీ నవంబర్ 2020లో ప్రభుత్వం అయనకు పొడిగింపు ఇచ్చింది. ఆ తర్వాత ఆయన పదవీ కాలం రెండుసార్లు పొడిగించబడింది.

# ఉత్తరాదిలో తగ్గని వర్ష బీభత్సం

న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలో వర్ష బీభత్సం కొనసాగుతోంది. గత మూడు రోజులుగా కురుస్తు న్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడటం, నదులు ఉధృతంగా ప్రవహించటం, వం తెనలు, ఇళ్లు కూలి పోవడం వంటి సంఘటనల్లో అనేక మంది మరణించారు. మృతుల సంఖ్య వం దల్లోనే ఉంటుందని భావిస్తున్నారు. దేశంలోని 23 రాష్ట్రాల్లో మంగళవారం భారీ, అతిభారీ, అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లో రెడ్‌అలర్ట్ ప్రకటించారు.పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచ ల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలో భారీ వర్షాలు కురు స్తాయని పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా ఈరోజు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఢిల్లీలోని యమునా నది సోమవారం సాయంత్రం 205.33 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించింది. రాత్రం తా నీటి మట్టం పెరుగుతూనే ఉంది, మంగళవారం ఉదయానికి అది 206.32 మీటర్లకు చేరుకుంది. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి నదిలోకి ఎక్కువ నీటిని విడుదల చేయడం వల్ల నీటిమట్టం పెరిగింది. హర్యానా, పంజాబ్‌లలో, మూడు రోజు ల భారీ వర్షాల తరువాత, నష్టాన్ని అంచనా వేయ డానికి, నిరాశ్రయులైన వారికి ఆహారం, నీరు, ఆశ్ర యం కల్పించడానికి ప్రత్యేకబృందాలను నియమిం చారు. ఉత్తర భారతదేశంలో అత్యంత వర్ష పభావి తమైన హిమాచల్ ప్రదేశ్‌లో,భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలా కుతలం చేశాయి, 30మంది మరణానికి దారి తీసింది. 3,000కోట్ల విలువైన నష్టం వాటిల్లిం ది. రాష్ట్ర రాజధాని సిమ్లాలో అత్యధికంగా 11 మం ది మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుల్లో 30మందిలో 29మందిని గుర్తిం చారు. వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడటంతో 500మంది పర్యాటకులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకు పోయారు. ఉత్తరాఖండ్ లో సోమవారం సాయంత్రం భారీవర్షం కారణం గా, కొండ రాళ్లు విరిగిపడి నలుగురు మృతి చెం దగా, ఏడుగురు గాయపడ్డారు. బండరాళ్లు కొండల పైనుంచి దూసుకెళ్లి అటుగావెళ్తున్న మూడు వాహ నాలపై పడటంతో అవి నుజ్జునుజ్జయ్యాయి. రాష్ట్రం లో మరణించిన వారి సంఖ్య 79కి చేరుకుంది. ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా సరిహద్దు ప్రాంతం లోని జుమ్మగడ్ నదిలో వరదల కారణంగా దానిపై నిర్మించిన వంతెన కొట్టుకుపోయింది, అక్కడ ఉన్న ఇండో-టిబెట్ సరిహద్దు రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీనుకు పైగా సరిహద్దు గ్రామా లు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయా యి. జోషిమఠ్‌కు 45కిలోమీటర్ల దూరంలోని జోషి మఠ్-నీతి రహదారిపై జుమ్మా గ్రామం సమీపంలో ప్రవహించే జుమ్మగడ్ నదిలో వరద సోమవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ సమయంలో వంతెన కూలిపోయింది. రోడ్డు మార్గంలో సరిహద్దు అవుట్‌పోస్టులకు సరఫరా కూడా నిలిచిపోయింది. నదికి కొన్ని మీటర్ల ఎత్తులో ఉన్న జోషిమఠ్-మలా రి రహదారిపై వరదనీరు చాలాసేపునిలిచి పోయిం ది. వరదలు పోటెత్తిన నదిలో మట్టి, బరువైన రాళ్లుకూడా ప్రవహిస్తున్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతు న్నారు. అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి పుష్కర్ ధామిచెప్పారు. రాష్ట్ర ంలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. జమ్మూలో, రాం బన్ సెక్షన్‌లో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి దెబ్బతినడంతో అమర్‌నాథ్ యాత్రవరుసగా నాలు గో రోజు నిలిపివేశారు. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదా రిని మూసివేశారు. దీంతో 15,000 మంది వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయారు.



## కారును ఢీకొట్టిన స్కూలు బస్సు

### ఆరుగురు మృతి

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో మం గళవారం స్కూల్‌బస్సు ఒక కారును ఢీ కొనడంతో ఇద్దరుచిన్నారులు సహా ఆరుగురు మృతిచెందారు. ఈప్రమాదంలో మరోఇద్దరు గాయపడ్డారు. ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేలో తెల్లవారు జామున రాంగ్ రూట్‌లో వస్తున్న స్కూల్ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న అరుగురు వ్యక్తులు మరణించారు. ఈ కారు గుర్గావ్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను అరెస్టుచేశారు. ఎస్ యూవీని ఢీ కొనడానికి ముందు ఎక్స్‌ప్రెస్‌వేలోని రాంగ్ రూట్ లో బస్సు తొమ్మిదికిలోమీటర్లు ప్రయాణించిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రమా దానికి బస్సు డ్రైవర్‌దే బాధ్యత అన్నారు.కారులో ఉన్న ఎనిమిది మందిలో అరుగురు మరణించారు.ఇద్దరు తీవ్రం గా గాయపడ్డారు. వారినిఆసుపత్రిలో చేర్చారు. ఈప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్ తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ, క్షతగాత్రులకు సరై న చికిత్స అందించాలని అధికారులను కోరారు.

# నాటోలో స్వీడన్ చేరికకు తుర్కియే గ్రీన్ సిగ్నల్

విల్నియస్ (లిథువేనియా): నాటోలో స్వీడన్ చేరికకు మార్గం సుగమమయింది. ఇన్నాళ్లూ స్వీడన్ చేరికకు మోకాలడ్డుతున్న తుర్కియే ఎట్టకేలకు మెత్తబడింది. తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌తో తమ దేశం నాటోలో చేరేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ అన్నారు. నాటోలో స్వీడన్ సభ్యత్వాన్ని అధికారికంగా అమోదించడానికి మేము చాలా పెద్ద అడుగు వేశాము. ఇది స్వీడన్‌కు చాలా మంచి రోజు అని విల్నియస్‌లో నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు క్రిస్టర్సన్ విలేకరులతో అన్నారు. నాటోలో చేరేందుకు స్వీడన్ చేసిన దరఖాస్తును ఆమోదం కోసం తమ దేశ పార్లమెంటుకు పంపేందుకు ఎర్డోగాన్ సోమవారం అంగీకరించినట్లు నాటో అధిపతి జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ తెలిపారు. కాగా స్వీడన్, టర్కీ మధ్య ఒప్పందాన్ని వివరిస్తూ ప్రత్యేక ఉమ్మడి ప్రకటన విడుదలయింది. టెర్రరిస్టులుగా భావించే అంకారా కుర్దిష్ కార్యకర్తలకు స్వీడన్ ఆశ్రయం ఇస్తోందని ఆరోపిస్తూ ఇన్నాళ్లూ స్వీడన్ సభ్యత్వ ప్రయత్నాలను తుర్కియే అడ్డుకుంటూ వచ్చింది.




కాగా రెండు దేశాల మధ్య తాజాగా కుదిరిన అవగాహన మేరకు తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ వీలైనంత త్వరగా నాటోలో స్వీడన్ చేరికను ఆమోదించడానికి కట్టుబడి ఉన్నారని స్వీడన్ ప్రధాని క్రిస్టర్సన్ చెప్పారు. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి రెండు దేశాలు ఉమ్మడి ప్రయత్నాలను కొనసాగిస్తాయి, అలాగే ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, పెట్టుబడులపై సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి అంగీకరించాయన్నారు.

## నాటో సమ్మిట్‌ను నిశితంగా పరిశీస్తున్నాం: - రష్యా

మాస్కో: లిథువేనియా రాజధాని విల్నియస్ లో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు రష్యా మంగళవారం తెలిపింది. నాటో కూటమి సభ్యులు ఉక్రెయిన్ సభ్యత్వం గురించి చర్చించే సమయంలో రష్యన్ వ్యతిరేక పాత్రను పోషిస్తున్నారని ఆ దేశ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ విలేకరులతో అన్నారు. ఇది నిస్సందేహంగా బలమైన రష్యా వ్యతిరేక భావాల తో కూడిన కూటమి శిఖరాగ్ర సమావేశం. రష్యా ను శత్రువుగా, ప్రత్యర్థిగా చూస్తారు. ఆ నేపథ్యంలోనే చర్చలు జరుగుతాయన్నారు. ఏదేమైనా కూటమి సమావేశం ఫలితంపై రష్యా అప్ర మత్తంగానే ఉంటుందన్నారు.

## ఉక్రెయిన్ కోసం నాటో మధ్యేమార్గం

విల్నియస్ (లిథువేనియా): ఉక్రెయిన్ కోసం నాటో ఒక మధ్యే మార్గాన్ని రూపొందిస్తుందని, తద్వారా అది చివరికి కూటమిలో చేరవచ్చునని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ మవగళవారం చెప్పారు. ఉక్రెయిన్ కోసం ఒక సంస్కరణతో కూడిన మధ్యేమార్గం రూపొందిస్తున్నారు. అయితే నాటోలో ఆ దేశం చేరికకు నిర్దిష్ట కాలపరిమితిని మాత్రం చెప్పలేమన్నారు. లిథువేనియా రాజధాని విల్నియస్‌లో జరిగిన నాటో సమ్మిట్ సందర్భంగా సుల్లివన్ విలేకరులతో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని కలుస్తారని కూడా ప్రకటించారు. అమెరికా, యూరప్ దేశాలు మద్దతు ఇస్తున్నప్పటికీ నాటోలో ఉక్రెయిన్‌కు తక్షణ ప్రవేశాన్ని మాత్రం సుల్లివన్ తోసిపుచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పుడు సభ్యత్వం ఇస్తే, అది నాటో మొత్తాన్ని రష్యాతో యుద్ధంలోకి తీసుకువస్తుంది అని అన్నారు. విల్నియస్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఉక్రెయిన్‌కు నాటో సభ్య దేశాలన్నీ సంఘీభావం ప్రకటించాయన్నారు. ఉక్రెయిన్‌పై మంచి అవగాహనకు రాగలమని తాను భావిస్తున్నానన్నారు. నాటోలో సభ్యత్వం ఇవ్వలేనప్పటికీ ఉక్రెయిన్‌ను నిర్దిష్టమైన భద్రతా చర్యలపై నాటో సభ్య దేశాలన్నీ చర్చిస్తున్నాయన్నారు. రష్యన్ దళాలను ఎదుర్కోవటంలో ఉక్రెయిన్‌కు ఇప్పుడు చేస్తున్న సాయానికి మించి, మరింత అండగా నిలిచేందుకు నాటో దేశాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అమెరికా అధ్యక్షుడు బిడెన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య బుధవారం జరిగే సమావేశంలో దీనిపై చర్చిస్తారని సుల్లివన్ చెప్పారు.

## జపాన్‌లో కుండపోతకు ఆరుగురు మృతి

టోక్యో: జపాన్‌లోని నైరుతి ద్వీపం క్యూషులో కుండపోత వర్షం, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఆరుగురు మరణించారు. ముగ్గు రు గల్లంతయ్యారని అధికారులు మంగళవారం తెలిపారు. గల్లంతైన ముగ్గురి కోసం గాలింపు జరుగుతోందని అధికారులు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున అప్ర మత్తంగా ఉండాలని జపాన్ వాతావరణ సంస్థ ద్వీపంలోని ఉత్తర ప్రాంతాల నివాసితులకు సూచించింది. ఇటీవల ప్రపంచంలోని వివిధ ప్రాం తాల్లో అసాధారణంగా భారీవర్షాలు కురిసిన తాజా దేశం జపాన్. ఇది వాతావరణ మార్పుల వేగంగురించి కొత్త భయాలను పెంచింది. వర్షం కారణంగా టైర్ల తయారీ సంస్థ బ్రిడ్జ్‌స్టోన్ సోమ వారం క్యూషులోని నాలుగు కర్మాగారాల్లో కార్యకలాపాలను నిలిపివేయవలసి వచ్చింది, అయితే మంగళవారం ఉదయం ప్లాంట్లు తిరిగి పనిచేశా యని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

## పాకిస్తాన్‌లో భారీ వర్షాలకు 86 మంది మృతి



ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 86 మంది మరణించారు. వీరిలో 16మంది మహిళలు, 37మంది పిల్లలు ఉన్నారు. మరో 151 మంది గాయపడ్డారు. గత 24గంటల్లో పాకిస్థాన్ అంతటా కురుస్తున్న భారీ వర్షాలకు ఆరుగురు మరణించగా, మరో తొమ్మిది మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా కుండపోత వర్షం కురుస్తుండటంతో వందలాది ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. పంజాబ్‌లో అత్యధికంగా భారీ వర్షాలకు 52మంది మరణించారు. ఖైబర్ పఖ్తున్వాలో 20మంది, బలూచిస్థాన్‌లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జాతీయ విపత్తు నిర్వహణ కమిటీ చైర్మన్ లెఫ్టినెంట్ జనరల్ ఇనామ్ హైదర్ మాట్లాడుతూ హిమానీనదాలు కరగడం వల్ల వరదలు సంభవించవచ్చునన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా విపత్తు వరదలు సంభవించినట్లయితే పాకిస్థాన్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

## హెలికాప్టర్ కూలి ఐదుగురు మృతి

ఖాట్మండూ: నేపాల్‌లోని ఎవరెస్ట్ పర్వతం సమీపంలో మంగళవారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో పైలట్‌తో సహా ఆరుగురు మరణించి నట్లు స్థానిక అధికారులు తెలిపారు. మెక్సికన్ జాతీయులైన ఐదుగురు పర్యాటకులు హెలికాప్టర్‌లో సోలుఖుంబు జిల్లాలోని లంజురా పాస్ సమీపంలో ఉండగా కూలిపోయిందని నేపాల్ పౌర విమానయాన అథారిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఐదు మృతదేహాలను వెలికితీసినట్లు విమానయాన అధికారులు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ

## 5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ... తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు

### మహాశక్తి

'తల్లికి వందనం' పేరుతో
మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు
చదువుతుంటే వారందరికీ
ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000

'ఆడబిడ్డ నిధి' నుంచి
18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి
నెలకు రూ. 1,500

'దీపం' పేరుతో
ప్రతి ఇంటికి ఏడాదికి
ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు

మహిళలకు
ఉచిత బస్సు ప్రయాణం

బీసీలకు రక్షణ చట్టం

బీసీలకు
రక్షణ చట్టం తెచ్చి...
వారికి అన్ని విధాలా అండ

యువగళం

20 లక్షల మంది
యువతకు ఉపాధి
నిరుద్యోగులకు
యువగళం నిధి నుంచి
నెలకు రూ.3,000
నిరుద్యోగ భృతి

అన్నదాత

ప్రతి రైతుకు
ఏటా రూ.20,000
ఆర్థిక సాయం

ఇంటింటికీ నీరు

"ఇంటింటికీ మంచి నీరు"
పథకం కింద
ప్రతి ఇంటికీ రక్షిత
త్రాగునీటి కుళాయి కనెక్షన్

పూర్ టు రిచ్

పేదలను
సంపన్నులను చేసే P4
ఐదేళ్లలో కనీసం
రెట్టింపు ఆదాయం



భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ

మీ మద్దతు తెలుపడానికి
ఈ నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇవ్వండి
+91 92612 92612